తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
12 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ❍ మార్చి 2027 నాటికి ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి చేయాలి
- ❍ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులు, పునరుద్ధరణ పనులను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలి
- ❍ ప్రతి విద్యార్థికి విద్యతో పాటు నైపుణ్యాలు అందేలా బోధించాలి
- ❍ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రిలో న వా త న ం గా నిర్మిస్తున్న ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఒప్పం దంలో నిర్దేశించిన గడువు మేరకు మార్చి 2027 నాటికి పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ, పునరుద్ధరణ పనులను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధనకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవన పనులను ఒప్పందంలో నిర్దేశించిన గడువు మేరకు మార్చి 2027 నాటికి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి భవన నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని వైద్య పరికరాలను ఏర్పాటు చేసి, విద్యుత్, నీరు, ఇతర అనుబంధ సౌకర్యాల పనులను సైతం పూర్తిచేయాలని సూచించారు. ఆసుపత్రి భవనం ప్రారంభించే నాటికే అన్ని విభాగాలు, పరికరాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని, ప్రారంభం నుంచే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జూనియర్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలి. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, చేపట్టిన పునరుద్ధరణ పనులను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చేలా పనులను వేగవంతం చేయాలని, నాణ్యతతో పాటు నిర్ణీత గడువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**వార్తా లోపలి పేజీలో**



# క్రీడల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట

- ❍ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
- ❍ జోనల్ స్థాయి పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**



క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, అధిక ప్రాధాన్యం ఇస్తోందని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లుగా గుర్తింపు పొందిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

– నాలుగు మండలాల నుంచి క్రీడాకారులు : జోనల్ స్థాయి పోటీల్లో భాగంగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో బాలురు, బాలికలు పాల్గొన్నారు. సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, ఓదెల మండలాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచిన వారిని తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

– విజేతలకు బహుమతులు : పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు సాయంత్రం సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, జోనల్ కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, సీనియర్ క్రీడాకారులు అమిరీశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, భైరగోని రవీందర్ గౌడ్, అంతటి సంతోష్ గౌడ్, బొల్లి సత్యం, గెల్లు మధుకర్, పీఈటీలు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అర్హుల ఓటు ఒక్కటీ మిస్ కావొద్దు

- ❍ నో మ్యాపింగ్ ఓటర్ల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలి
- ❍ నోటీసులు అందుకున్న వారి నుంచి పత్రాలు తీసుకుని క్షుణ్ణంగా వెరిఫై చేయాలి
- ❍ డిలీషన్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా పరిశీలన ను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నో మ్యాపింగ్ ఓటర్ల విషయంలో ఆధారాలు లేకుండా ఎలాం టి నిర్ణయాలు తీసుకోవద్దని, నోటీసులు అందుకున్న వారి నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.





# ఎస్ఐఆర్ నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి

❍ 22-ఏ ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి ❍ తహసీల్దార్లతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం సాక్షి:

ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా అనామలీస్, నో మ్యాపింగ్ కేటగిరీలో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు అందించి, పక్కాగా మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా విచారణ నిర్వహించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, వాటి పంపిణీ, విచారణ ప్రక్రియపై ఒక్కో మండలం వారీగా సమీక్షించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సంఘం గడువు పొడిగించిన నేపథ్యంలో ఈ వెసులుబాటును వినియోగించుకుని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని అన్నారు. నోటీసుల విచారణ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి కేసుకు సంబంధించిన ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ముందుకెళ్లాలని అన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పోలింగ్ స్టేషన్ల వారీగా ప్రతిరోజూ బీఎల్ఓలు, సూపర్వైజర్ల పనితీరును పర్యవేక్షించాలని తహసీల్దార్లకు సూచించారు. పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేరే ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు ఉంటే, అలాంటి వారు ఫారం – 8 సమర్పించేలా చూడాలన్నారు. చివరి నిమిషంలో హడావుడి పడకుండా గడువు కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేసేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం



**సెప్టెంబర్ జనం సాక్షి** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి సంవత్సరం చవితి సందర్భంగా ఇండ్లలో పూజించేందుకు మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ప్రజలకు అందిస్తున్నాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసే వినాయకుని విగ్రహాలు, ప్రతిమలు హానికరమైన రసాయనాలు కలిగి ఉండటం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుంది. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. పండుగ సందర్భంగా వినాయక ప్రతిమలతో పాటు వివిధ రకాల మొక్కలను పంపిణి చేస్తున్నాం. తమ కాలనీలోని యువతలో చైతన్యం నింపుతూ ప్రతి యేడాది మట్టి గణేశుడిని ప్రతిష్ఠించి వైభవంగా పూజలు చేస్తున్నాం.

# పర్యావరణ హితంగా జరుపుకోవాలి



**సెప్టెంబర్ జనం సాక్షి** వినాయక చవితి ఉత్సవాలను అందరూ పర్యావరణ హితంగా జరుపుకోవాలి. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్లో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడే కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదు. ఈ విషయాన్ని యువత అర్థం చేసుకోవాలి. ప్రజలకు ఇబ్బందులు కలిగే పద్దతులను పక్కనపెట్టి పర్యావరణ హితమైన మట్టి గణపతులకు ప్రధాన్యం ఇవ్వాలి.

# పోషణ మాసం కార్యక్రమాలు



**రాయికల్ సెప్టెంబర్ జనం సాక్షి** :రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఇటిక్యాల ఐదవ సెంటర్లో పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం గూర్చి ఆరోగ్యం గూర్చి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ పోషణ మాసం నెలరోజుల కార్యక్రమంలో భాగంగా తీసుకోవలసిన పోషకాలు కలిగిన ఆహార పదార్థాలు ప్రదర్శించడం జరిగింది ఆకుకూరలు పాలు పండ్లు చిరుధాన్యాలు మిల్లెట్స్ తదితర పదార్థాలు తీసుకోవాలని గర్భిణీలకు బాలింతలకు తల్లులకు సూచనలు ఇవ్వడం జరిగింది పిల్లలకు ఎలాంటి పౌష్టికాహారం అందించాలి అనే విషయాలు తెలపడం జరిగింది మరియు పోషకాహారం గూర్చి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ వార్డు సభ్యురాలు ఏ లావణ్య కార్యదర్శి టి రాజేష్ అంగన్వాడి టీచర్ ఈ సుజాత ఏఎన్ఎం రజిత ఆశా వర్కర్ సుమలత గర్భిణీలు బాలింతలు ఐదు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి



**చిగురుమామిడిసెప్టెంబర్11(జనంసాక్షి)**:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి, ఉల్లంపల్లి గ్రామాలలో ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచే పురుగు (స్టెమ్ బోరర్)ఉల్లికోడు సమస్య అధికంగా ఉందని వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ సూచించారు.ఉల్లంపల్లి గ్రామంలో రైతులతో పాటు పంట పొలాలను ఆయన సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు .ప్రస్తుతం వరి పంట పీలక మరియు చిరు పొట్ట దశలో ఉండగా,ఈ దశలో కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పురుగు ఆశించినప్పుడు వరి మొక్క మధ్య కాడలోకి ప్రవేశించి పంటకు నష్టం కలిగిస్తుందన్నారు రైతులు జాగ్రత్తగా గమనించినట్లయితే వరి పీలక దశలో పురుగు ఆశించినట్టయితే మధ్య కాడ ఎండిపోవడం తో పాటు హార్ట్బ్లైట్ లక్షణం కనిపిస్తుందని చెప్పారు. మొక్కను లాగితే సులభంగా బయటకు రావడం, కాండంలో పురుగు లేదా దాని విసర్జన పదార్థాలు కనిపించడం వంటి లక్షణాలను రైతులు గుర్తించాలని సూచించారు..రైతులు పంటను నిరంతరం పరిశీలిస్తూ పురుగు లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలి



**మేడిపల్లి,సెప్టెంబర్ 11 (జనంసాక్షి)**:గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండలాల వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో మేడిపల్లి మండలకేంద్రంలో నిస్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రోజు ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు మండలాల రెవెన్యూ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ పాల్గొని మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. మండపాల వద్ద ఏ విధమైన చిన్న సంఘటనలు జరిగిన నిర్వాహకులపై కేసులు పెడతామని, భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలైనా పేకాట, మద్యపానం సేవించడం, అశ్లీల డాన్సులు చేయడం వంటి కార్యక్రమాలు చేయకూడదని అన్నారు. మండపాల ప్రాంతంలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని తెలిపారు. మండపాల నిర్వాహకులతో వాట్సప్ గ్రూప్ క్రియేషన్ చేసి నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. మండపాల ప్రాంతంలో రాత్రి వేళల్లో ఇద్దరు నిర్వాహకులు పర్యవేక్షించాలని అన్నారు. మండపాల వద్ద ఏ విధమైన ఇబ్బంది జరిగిన డయల్ 112, విపిఓ లకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మేడిపల్లి భీమారం మండలాల సబ్ ఇంజనీర్ లు సతీష్, హరి ప్రసాద్ లు, ఆర్ ఐ మంగి నాయక్, సీనియర్ అసిస్టెంట్ రాజలింగం, షబానా లు, మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాసు, వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**హుజూరాబాద్, సెప్టెంబర్11(జనం సాక్షి)**వినాయక చవితి సందడి నెలకొంది. ఈ నెల 14 సోమవారం నుంచి మొదలయ్యే వినాయక నవరాత్రులను పురస్కరించుకొని వినాయక మండపాలు రూపుదిద్దుకుంటున్నాయి. మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీలు, యువత నిమగ్నమయ్యారు. ప్రతిష్టకు గణనాథులను తరలిస్తున్నారు. అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలు, రంగులతో తయారు చేసిన ప్రతిమల కంటే పర్యావరణ హితమైన మట్టి వినాయకులనే పూజించడం శ్రేష్ఠమని వేద పండితులు, స్వచ్ఛంధ సంస్థలు, పర్యావరణ ప్రేమికులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి. కొందరు మాత్రం ప్రకృతి ప్రేమికులు సహజసిద్ధమైన రంగులతో తయారు చేసిన మట్టి వినాయకులను ప్రతిష్ఠిస్తూ ప్రత్యేకత చాటుతున్నారు.వినాయకచవితిని పురస్కరించుకుని ప్రకృతిని కాపాడే దిశగా అడుగులు వేయాల్సిన అవశ్యత ఉందని, తొలి పూజ అందుకునే గణేశుడిని సహజసిద్ధమైన, ప్రకృతికి ఎలాంటి ముప్పు కలిగించని మట్టితో తయారు చేసినా ఏ ఆకృతిలో కొలిచినా ఆలకిస్తారని సూచిస్తున్నారు. చాలా మంది మార్కెట్లో సులువుగా దొరికే ప్లాస్టర్ ఆఫ్ పారీస్ (పీవోపీ)తో తయారు చేసిన రంగురంగుల బొజ్జగణపయ్యలను తెచ్చు కొని పూజిస్తారు. అయితే రసాయనాలతో తయారు చేసిన ఈ విగ్రహాల కంటే మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణా నికి ఎంతో శ్రేయస్కరమని చెబుతున్నారు. లిప్లాస్టర్ ఆఫ్ పారిస్తో చాలా ప్రమాదాలు వినాయకులను తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నీటిలో కరగదు. మట్టిలో కలవదు. నిప్పుకూ దహనం కాదు. దీనిలో ముడిపదార్థం జిప్సం. చెరువుల్లో, ఇతర నీటి వనరుల్లో ఈ విగ్రహాలను వేస్తాం. వాటి తయారీలో వాడే హానికర రసాయనాలతో డయేరియా, చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉంది. తగరంతో చర్మ వ్యాధులు వస్తాయి. చర్మం రంగు మారుతుంది. స్కిన్ క్యాన్సర్ కు ఆస్కారం ఉంది. ఆర్సానిక్ వల్ల తల వెంట్రుకలు ఊడతాయి. సీసం వల్ల కడుపునొప్పి వస్తుంది. శరీర పటుత్వం తగ్గుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసిన నీటిని వినియోగిస్తే వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంది. జల చరాలు, పశువులకూ ఆ నీటితో ముప్పే. అందుకే రసాయనాలతో చేసిన విగ్రహాలను తగ్గించాలంటున్నారు



# ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా కోకో సాగు

**మేడిపల్లి,సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** ఉద్యాన శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో మేడిపల్లి మండలంలో ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటగా కోకో సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీమతి కట్టా లత అధ్యక్షత వహించారు. నాలుగు సంవత్సరాలు పైబడిన ఆయిల్ పామ్ తోటలో, రైతులు అంతర పంటగా కోకో సాగు చేసుకోవాలని సూచించారు కోకో సాగు కోసం ప్రభుత్వం ప్రోత్సహకం అందిస్తుందని తెలియజేశారు. ఒక ఎకరానికి మొదటి సంవత్సరం 4800/- మరియు రెండవ సంవత్సరం 2400/- రాయితీగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు అలాగే ఇట్టి కార్యక్రమానికి కోకో సాగు గురించి శాస్త్రీయంగా వివరించడానికి ప్రముఖ చాక్లెట్ తయారీ కంపెనీ మోండలీస్ ఇంటర్నేషనల్ (క్యాడ్బరీ) సీనియర్ సాంకేతికతాదికారి మనోజ్ విచ్చేసి రైతులకు కోకో సాగు పై అవగాహన కల్పించారు. నాలుగేండ్లకు పై బడి, నీటి వసతి కలిగిన, ఆరోగ్య కరమైన



ఆయిల్ పామ్ తోటల్లో కోకో సాగు చేపట్టి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. జగిత్యాల డివిజన్ టెక్నికల్ ఉద్యాన అధికారిణి బి. మంజువాణి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలో కోకో సాగు చేపట్టదలచిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా ప్రతులతో ఉద్యాన అధికారులను సంప్రదించాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి మేడిపల్లి గ్రామ సర్పంచ్, జగిత్యాల జిల్లా లోని ఉద్యాన అధికారులు వి ఐలయ్య, అర్చన, ఏవో షాహిద్ అలీ ఏఈవోలు, జగిత్యాల జిల్లా హెచ్.ఈ.ఓ లు, ఆయిల్ పామ్ కంపెనీ, డ్రిప్ కంపెనీ యాంత్రీకరణ ప్రతినిధులు జిల్లాలోని వివిధ మండలాల నుంచి విచ్చేసిన రైతులు పాల్గొనడం జరిగింది.

# రుద్రంగి లో రోడ్డు భద్రతపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

రుద్రంగి సెప్టెంబర్ 11 (జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కేరళ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు .పట్టణంలోని ఇందిరా చౌక్ లో విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి రోడ్డు భద్రత నినాదాలు చేస్తూ ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మోతిరామ్ మాట్లాడుతూ.. విద్యార్థులు స్కూల్ బస్సును సురక్షితంగా ఎక్కి దిగాలని సూచించారు. వాహనదారుడు సురక్షితంగా ఉంటే అతని కుటుంబం సురక్షితంగా ఉన్నట్టేనని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, బంధువులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు .ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారులో వెళ్లేటప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలని,వాహనాలను అతివేగంగా



నడపకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తల్లిదండ్రులకు వివరించి చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అత్యవసర సమయంలో 112 నంబర్ కు డయల్ చేయాలని కోరారు. విద్యార్థుల వినతి మేరకు పలువురు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లతిక, స్కూల్ ఇంచార్జ్ నరిగే విజయ్,హెడ్ కానిస్టేబుల్ జగదీశ్వర్,హోంగార్డ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలపై రైతులు కన్నెర్ర

**గన్నేరువరం,సెప్టెంబర్11(జనంసాక్షి):**వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా అందడం లేదంటూ గన్నేరువరం మండలానికి చెందిన రైతులు ఆందోళనకు దిగారు. గన్నేరువరం ,మైలారం, చాకలివానిపల్లె, సాంబయ్య పల్లె గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం మండల కేంద్రంలోని 33/11 కేవిఏ విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించి ధర్నా చేపట్టారు. విద్యుత్ కోతల కారణంగా పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వ్యవసాయానికి 12 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, తమకు కనీసం ఆరు గంటల





కూడా నాణ్యమైన విద్యుత్ అందడం లేదని రైతులు ఆరోపించారు. తరచు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో బోర్లు, మోటర్లు పనిచేయక పంటలకు నీరు అందడం లేదని, దీంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించమని గుర్తు చేసిన రైతులు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ ఆంజనేయులు సబ్ స్టేషన్ కు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రైతులు విద్యుత్ సమస్యలపై ఏఈ కి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ డిమాండ్ పెరగడంతో సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఏఈ అంజనేయులు వివరించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాను మెరుగుపరుస్తామని, మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు విలాసాగరం రామచంద్రం, సందవేని ప్రశాంత్, జక్కనపల్లి సత్తయ్య,న్యాత సుధాకర్,కాంతాల అంజిరెడ్డి,బోయిని అంజయ్య, బోయిని బాలయ్య, జీల అంజయ్య, ఏ. భగవాన్ రెడ్డి, కొట్టి నర్సయ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చెరువు కట్టను పరిశీలించిన డి ఈ శ్రీనివాస్



**ముస్తాబాద్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి )**ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో చెరువు కట్ట పగుళ్లుగా ఉన్నాయని చెప్పి కట్ట వెడల్పుకు మరమ్మత్తులు చేయాలని ఇది చాలా అత్యవసర మరమ్మత్తు అని చెప్పగానే వెంటనే స్పందించిన ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్ ఏ ఈ నవీన్ బదనకల్ గ్రామానికి రావడం జరిగింది దీని పరిశీలించి సానుకూలంగా స్పందించి ఇది పని పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్తాబాద్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్ గ్రామ యువకులు పాల్గొన్నారు

## మురికి కాలువ నిర్మాణం కోసం వినతి



**రాయికల్ సెప్టెంబర్ జనం సాక్షి :**రాయికల్ పట్టణంలోని ఒకటవ వార్డులో గల కుమ్మర శాలి వాహన సేవా సంఘం సభ్యులు పురపాలక సంఘం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు సంఘం భవనం ముందర మురికి కాలువ లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని నివాసాల నుంచి వచ్చే మురుగు నీరు వెళ్లేందుకు సరైన కాలువ లేకపోవడంతో అక్కడే నిల్వ ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దోమలు, పందులు అధికంగా చేరి ప్రజలు విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, ఒకటవ వార్డులో త్వరగా మురికి కాలువను మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రసాద్, కొత్తపల్లి వినోద్, హనుమాండ్లు, గంగరాజం, శివరాజం, రాజేశం, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ



**సిరికొండ, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):** సిరికొండలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను విద్యుత్ శాఖ ఎస్ఈ పి.వి. రాజేశ్వర్, డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్--డిచ్‌పల్లి)తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ పరికరాలు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సబ్‌స్టేషన్ ద్వారా జరుగుతున్న విద్యుత్ సరఫరాపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్పందించి పరిష్కరించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సబ్‌స్టేషన్‌కు సంబంధించిన సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, నిరంతరం హెడ్‌క్వార్టర్స్‌లోనే అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా పర్యవేక్షణలో ఏవైనా లోపాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



**గంగాధర సెప్టెంబర్ 11(జనంసాక్షి):** విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు నైతిక విలువలు,క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను నేర్పిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని డిప్యూటీ సీఈఓ దమ్ముని రాము పేర్కొన్నారు.శుక్రవారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన బెస్ట్ టీచర్ అవార్డ్ ల ప్రదానం కార్యక్రమంలో పాల్గొని మండలంలోని వివిధ పాఠశాలల నుండి బెస్ట్ టీచర్లుగా ఎంపికైన 28 మంది ఉపాధ్యాయులను అభినందించారు.మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు వై విశ్వకర్మను మరియు బెస్ట్ టీచర్లుగా ఎంపికైనవారిని శాలువాలు మెమెంటోలు ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ సమాజ అభివృద్ధికి అవసరమైన విలువలను వారిలో పెంపొందిస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు.దేశ ప్రగతికి విద్యనే పునాదని నాణ్యమైన విద్యను అందించి భావితరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎలిగేటి మల్లికార్జున్.మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బొజ్జ సురేష్ కుమార్.శశికాంత్ రెడ్డి.ప్రభావతి.అనిత.ఎమ్మార్సీ సిబ్బంది ఉపాధ్యాయులు.అవార్డ్ విజేతలు పాల్గొన్నారు.

## మానకొండూర్ అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 11(జనంసాక్షి )**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం మాట్లాడుతూ.. మానకొండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేపట్టిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, గతంలో టీడీపీ హయాంలో నిర్మించిన రోడ్లకు కనీసం ప్యాచ్‌వర్క్‌లు కూడా చేపట్టడం లేదని ఆరోపించారు. మండలంలోని విద్యుత్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అన్నపూర్ణ ప్రాజెక్టు నుంచి అనంతరం చెరువుకు నీటిని నింపాలని, మిడ్ మానేరు ప్రాజెక్టు కుడికాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే గాలిపల్లి, తాళ్లపల్లి, నరసక్కపేట గ్రామాల నీటి సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి, కేతిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్, మండల కన్వీనర్ ఎల్లోజీ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు



**కరీంనగర్ కల్చరల్,సెప్టెంబర్ 11 (జనం సాక్షి)**పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాన్ని కోలాటాలు, ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకువచ్చి పాఠశాల ఆవరణలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులతో విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు, జ్ఞానం ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గణనాథుని స్మరిస్తూ నృత్యాలు, గానాలతో ఆకట్టుకున్నారు. “మట్టి గణపతిని పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి” అంటూ నినాదాలు చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మట్టి గణపతి విగ్రహాల ప్రాముఖ్యతను వివరిస్తూ పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని సందేశాన్ని ఇచ్చారు.కార్యక్రమంలో పారమిత పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.ఎం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామధేను కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**సిరికొండ సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**సిరికొండ మండల కేంద్రంలోని కామధేను జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారని, రాబోయే కాలంలోనూ మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు సాధించిన ఎంపీసీ విద్యార్థి డి. యశ్వంత్ 470 మార్కులకు 464 మార్కులు సాధించినందుకు కళాశాల యాజమాన్యం తరఫున రూ.5 వేల నగదు పురస్కారంతో సత్కరించారు .కళాశాల కరస్పాండెంట్ బి. లింబాద్రి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగుతూ, సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.మోటివేషనల్ స్పీకర్ ఎం. నవీన్ విద్యార్థులకు సమయ నిర్వహణపై అవగాహన కల్పించారు. చదువుతో పాటు సమయాన్ని సక్రమంగా నిర్వహించుకోవడం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని, ప్రణాళికతో ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధించవచ్చని మార్గనిర్దేశం చేశారు.ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాశాల ఆవరణలో సందడి నెలకొంది. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అతిథులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల సర్వ సభ్య సమావేశం కు సర్పంచుల గైర్హాజరు



**సిరికొండ సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**సిరికొండ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఎంపీడీవో మహ్మద్ రఫీ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ప్రత్యేక అధికారి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీఓ తారాచంద్, డా. అరవింద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.మండలంలో 30 గ్రామాలు, 30 మంది సర్పంచులు ఉండగా సమావేశానికి పలువురు సర్పంచులు హాజరుకాలేదు. ముఖ్యంగా మహిళా సర్పంచుల హాజరు పరిమితంగానే ఉండగా ముగ్గురు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించాల్సిన మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచుల హాజరు పూర్తిస్థాయిలో లేకపోవడం కనిపించింది.ఉపాధి హామీ పనులపై సమీక్ష మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతిని సమీక్షించారు. పనులకు హాజరవుతున్న కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లపై పరిశీలన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై కూడా సమీక్ష నిర్వహించారు. మండలంలో మంజూరైన ఇళ్లలో పూర్తయినవి, నిర్మాణంలో ఉన్నవి, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల వివరాలను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వైద్యంపై సమీక్ష.. డెంగ్యూపై అప్రమత్తత వైద్య అంశాలపై డా. అరవింద్ సమావేశంలో అవగాహన కల్పించారు. ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని, బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యల విషయంలో ఆందోళన చెందకుండా వైద్యుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.మండలంలోని పలు గ్రామాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో వ్యాధి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామాల్లో నీరు నిలిచే గుంతలను గుర్తించి వాటిని తొలగించాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నిల్వ నీటి ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు జ్వరం, ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.గ్రామాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో రఫీ అహ్మద్ సూచించారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.సమావేశంలో ప్రత్యేక అధికారి ప్రకాష్, ఎంపీడీవో మహ్మద్ ఎంపీఓ తారాచంద్, డా. అరవింద్, మండల స్థాయి అధికారులు,వివిధ శాఖల సిబ్బంది,హాజరైన సర్పంచులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానాలు



**కమాన్ పూర్, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కమాన్ పూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయిన వారికి శుక్రవారం వేరువేరుగా ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.కమాన్ పూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కుందారపు బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన కానిస్టేబుల్ కురపాటి శ్రీలత ను ఆమె విధులు నిర్వహిస్తున్న కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కొట్టే ప్రసాద్ సమక్షంలో శాలువా కప్పి, జ్ఞాపిక షీల్డ్ అందజేసి అభినందించారు. శ్రీలత గత మే నెలలో హర్యానా రాష్ట్రంలోని మధుబన్, కర్నాల్ లో మే 23 నుండి 27 వరకు జరిగిన 3వ ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ – యోగాసన పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని యోగా విభాగంలో కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. అదే విధంగా కమాన్ పూర్ మండలంలోని ఆదివరాహ స్వామి దేవస్థానం ఆవరణలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గా ఎన్నికైన దేవనపల్లి చక్రపాణి, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన గుండేటి రాజేష్, రామగిరి మండల పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు బండారి సదానందం ను శాలువాలతో సత్కరించి, చేనేత దినోత్సవం నాటి జ్ఞాపిక షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, బూర్ల సంపత్, పోలీస్ సిబ్బంది, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలి



**కమాన్ పూర్, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :** ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని కమాన్ పూర్ తహసిల్దారు వాసంతి సూచించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను ఆమే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి, విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాల వివరాలను బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఆధారాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ మాట్లాడుతూ.. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు అవసరమగు ధృవపత్రాలను బీఎల్వోలకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. ఓటు హక్కు కోల్పోకుండా బీఎల్వోలు ప్రతి ఒక్కరితో మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ పాటు సీనియర్ అసిస్టెంట్ సతీష్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక , బీఎల్వోలు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం



మంథని, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) : తమ పై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని, మంథని కూరగాయల మార్కెట్ ను యుద్ధప్రతీపదికన వెంటనే పూర్తిచేసి రైతులకు ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల కోసం మా స్వంత భూములు ఇచ్చిన సుదీర్ఘ చరిత్ర మా కుటుంబానిది అని సునీల్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మంథనిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. మంథని అభివృద్ధి కాంక్షించే రాజకీయ పార్టీలలో మొదటి స్థానంలో నిలిచేది భారతీయ జనతా పార్టీ అని అందుకుగాను కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు మంథని పురపాలక సంఘానికి వస్తున్న కోట్లాది నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడు మద్దతుగా నిలుస్తుందని ఈ అభివృద్ధికి ఆటంకం కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. కానీ కొందరు పనిగట్టుకుని మంథని మున్సిపల్ కూరగాయల మార్కెట్ భవన నిర్మాణ పనులలో జాప్యానికి తమ కుటుంబమే కారణం అంటూ విష ప్రచారం తో రాజకీయం చేయాలని చూస్తున్న వారికి గట్టి హెచ్చరిక చేశారు. చందుపట్ల రామ్ రెడ్డి హయాంలో మంథని మార్కెట్ కి పునాదులు పడ్డాయని ఆ మార్కెట్ అభివృద్ధి లో మా సలహా సూచనలు ఎప్పుడు అందిస్తూనే ఉన్నామని. అనాలోచితంగా తొందరపడి భవన నిర్మాణం చేయకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని సౌకర్యాలతో ఆ నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ సిబ్బందికి గాని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి గాని భారతీయ జనతా పార్టీ నుండి నిరంతరం సూచనలు చేస్తూనే ఉన్నాం అని ఆయన చెప్పారు. మంథని అభివృద్ధి చెందకూడదని కేవలం అసూయ ద్వేషంతో బట్ట కాల్చి మీద పడేసి రాజకీయాలు చేద్దామని చూసే వారికి మంథని ప్రజానీకం ఎప్పుడు కర్ర కాల్చి వాత పెడుతుందనే విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు.రాజకీయంలో వ్యక్తిత్వమే ప్రధానమని కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఎదుటి వారిపై అసత్య ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాసేవలో తమ కుటుంబానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని గుర్తు చేశారు. గత 15 సంవత్సరాలుగా ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తూ సేవా భావంతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ మాజీ పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ వొజ్జల మురళీకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ఎడ్ల సాగర్ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి లక్ష్మణ్ ఆ ఇంటి మల్లేష్ కార్యదర్శి పార్వతి విష్ణుఓబీసీ మోర్చా అధ్యక్షులు గుడ్లగురవేష్ మండల ఉపాధ్యక్షులు ఎల్లవేణి సమ్మయ్య నాయకులు చందు సాయి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ ఆపరేటర్ల అందజేత



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం సాక్షి**మనోరమా హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా. శిరిపల్లి శ్రీనివాస్ మానవతా దృక్పథంతో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిజామాబాద్‌కు 20 మాన్యువల్ బ్లడ్ ప్రెజర్ (బీపీ) అపరాటస్‌లను విరాళంగా అందించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నిజామాబాద్ సూపరింటెండెంట్ డా. ఎల్. రాములు, డా. శిరిపల్లి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు.ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను విరాళంగా అందించడం ద్వారా రోగుల వైద్య సేవలకు తోడ్పాటు అందించిన డా. శిరిపల్లి శ్రీనివాస్ సేవలను ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం అభినందించింది.

## భక్తి భావంతో ఉత్సవాలు నిర్వహించాలి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం సాక్షి** వినాయక మండపాల నిర్వహకులు యువత ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. శ్రీ ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని మార్వాడి గల్లి లో గల కార్యాలయంలో వినాయక ఉత్సవ నిర్వాహకులకు చెందాలను రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందూరు యువత భక్తి మార్గంలో నడవాలని సూచించారు. వినాయక ఉత్సవాలను హిందూ సాంప్రదాయం ప్రకారం ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా శాంతియుతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం తమ ట్రస్టు ద్వారా సహకారం అందిస్తామని గత సంవత్సరం 725 మండపాలకు అందించినట్లు పేర్కొన్నారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఈ ఏడాది కూడా వచ్చిన వారందరికీ తన వంతు సహకారం ఉంటుందన్నారు. వినాయకుడు కేవలం ఒక పండుగకు సంబంధించిన దేవుడు కాదని సంస్కృతి సనాతన ధర్మం ఐక్యతకు ప్రతీక అని చెప్పారు.వినాయకుడిని పూజిస్తే విఘ్నాలు తొలగి శుభాలు జరుగుతాయన్నారు. ఇంటింటా గణపతి పూజా చాలాకాలంగా ఉన్నప్పటికీ సామూహిక ఉత్సవాలకు బాలగంగాధర్ తిలక్ ప్రోత్సహించాడని గుర్తు చేశారు. దీనిద్వారా ప్రజలు ఒకచోట చేరి సామూహిక ఐక్యతను పెంపొందించుకొనే అవకాశం ఉంటుందన్నారు. శనివారం కూడా ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రధానం



ముస్తాబాద్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి )ముస్తాబాద్ మండల కేంద్రం లో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మండల స్థాయి ఉత్తమ ఉపా ధ్యాయులకు అవార్డులు ఇవ్వడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇట్టి అవార్డు మాకు మరింత బాధ్యతలు పెంచిందని విద్యా వ్యవస్థను మంచి ఫలితాలతో మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి రవీందర్ గారు ఎంపీడీవో లచ్చాలు ,ఎమ్మార్వో ఫరూఖ్ కాంప్లెక్స్ హెచ్ఎం లు నిమ్మ రాజిరెడ్డి ,రాజేశ్వరి మేడం భూపతి ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంజ గౌడ్, బాలకిషన్, ఎల్లారెడ్డి ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరంలోని 48వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ కర్రె పద్మ - అనిల్ కుమార్ ఆధ్వర్యంలో, అపోలో రీచ్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని



మేయర్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు ముందుకు వచ్చి మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజ రమా - శివరాం, ఎన్నం లక్ష్మీ - ప్రకాష్, నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వతం మల్లేశం, అపోలో రీచ్ హాస్పిటల్ సిబ్బంది, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన శాస్త్రీయంగా చేపట్టాలి



**కమాన్‌పూర్, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా చేపడుతున్న జనగణనలో బీసీ కులగణనను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో బీసీల కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుని ప్రకటించిందని తెలిపారు. అయితే జనగణన ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ బీసీలకు ప్రత్యేక కులం కాలమ్ లేకుండా కులగణన చేపడితే బీసీ కులాల జనాభా వాస్తవంగా నమోదు కాక నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కులానికి ప్రత్యేక యూనిట్ కోడ్ కేటాయించి, కులాల వారీగా జనాభాను ఖచ్చితంగా నమోదు చేయాలని కోరారు. బీసీల జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు అవకాశం ఉంటుందని పేర్కొన్న ఆయన, కులగణనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మిడ్ మానేరు కుడి కాలువ నుంచి నీరు విడుదల చేయాలి



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల పరిధిలోని మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి కుడి కాలువ ద్వారా పంటలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గాలిపల్లి, తాళ్లపల్లి, జవారిపేట గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం గాలిపల్లి--ఇల్లంతకుంట కాలువ బ్రిడ్జిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వర్షాకాలంలోనే పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని, నెలలో రెండు, మూడు సార్లు కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే భూగర్భజలాలు పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. సమాచారం అందుకున్న ఇల్లంతకుంట ఎస్సై ఉపేంద్ర చారి రైతులతో మాట్లాడారు. అనంతరం ఇరిగేషన్ డీఈ వేగ్గలం సూర్యప్రకాష్ రైతులతో మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని రైతులు హెచ్చరించారు. సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి రైతులకు సాగునీరు అందించాలని కోరారు.

### నాగేపల్లి స్మశానవాటిక వద్ద ఐమ్యాక్స్ లైట్ ప్రారంభం

రామగిరి, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం నాగేపల్లి గ్రామ స్మశానవాటిక వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐమ్యాక్స్ లైట్‌ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవీన దివ్య సుధాకర్ గారి ఆధ్వర్యంలో ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదుపాయంతో ఇకపై చీకటి కష్టాలు తీరనున్నాయని, ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, నాగేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సదయ్య, మాజీ ఉప సర్పంచ్ వేముల కనుకయ్యహరీష్, బంకు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం సాక్షి:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో శుక్రవారం అదనపు కలెక్టర్ భుజంగరావు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు.



ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమణ్ రెడ్డి, ప్రశాంత్, కలెక్టరేట్ డీ సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్ పంపిణీ చేసిన వివిధ గ్రామాల సర్పంచులు

**గన్నేరువరం, సెప్టెంబర్11(జనంసాక్షి):** జడ్.పి.హెచ్.ఎస్ గన్నేరువరం పాఠశాలలో 2026 - 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నూతన యూనిఫామ్‌లను శుక్రవారం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు గన్నేరువరం సర్పంచ్ రంగనవేని లచ్చిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే రామయ్య, ఉప సర్పంచ్ రామంచ స్వామి పంపిణీ చేశారు. అలాగే మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల కవిత, ఉప సర్పంచ్ బరిగల శంకర్ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. అలాగే గునుకుల కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, హెచ్ఎం నరేష్, కార్యదర్శి రాజేష్ పంపిణీ చేశారు. సర్పంచ్ సొల్ల అజయ్ వర్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలు ఎదుగుతున్నారు. నాణ్యతమైన టీచర్లతో ఇవాళ ప్రభుత్వ పాఠశాల నడుస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రస్తుతం లక్షల రూపాయలు పెట్టి ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు. ప్రైవేట్






పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులకు భారంగా ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తోపాటు స్కూల్ యూనిఫామ్ లు, క్వాలిఫైడ్ టీచర్స్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారు. ప్రతి విద్యార్థిని ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించి ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు.

# వడ్డేపల్లి పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలి

**నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలకు నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజాప్రతినిధులు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)కు వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగినన్ని తరగతి గదులు, భవన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడితే విద్యార్థులకు



సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యనభ్యసించే అవకాశం కలుగుతుందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వడ్డేపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలకు నూతన భవన నిర్మాణాన్ని మంజూరు చేసి, త్వరితగతిన పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ అంజయ్య, ఉప సర్పంచ్ పోచయ్య, 5వ వార్డు సభ్యుడు మొల్ల సమీర్, 10వ వార్డు సభ్యుడు రామ్ సింగ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గండ్ల పండారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం తండా నల్లగుట్ట తండా రోడ్డుకు అటవీ అనుమతులు మంజూరు చేయాలి

**నిజాంసాగర్:** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామ పరిధిలోని సీఎం తండా––నల్లగుట్ట తండా రోడ్డు నిర్మాణానికి అవసరమైన అటవీశాఖ అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ వడ్డేపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు జిల్లా అటవీశాఖ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పిం చారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొజ్జ అంజయ్య, ఉప సర్పంచ్ పోచయ్య, వార్డు సభ్యులు మొల్ల సమీర్, రామ్‌సింగ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గండ్ల పండారి తదితరులు అటవీశాఖ అధికారిని కలిసి రోడ్డు సమస్యను వివరించారు. సీఎం తండా, నల్లగుట్ట తండాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ఆయా తండాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారడంతో ప్రజలు,



విద్యార్థులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.తండాల ప్రజల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన అటవీశాఖ అనుమతులను త్వరగా మంజూరు చేసి, రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా సహకరించాలని వారు అధికారిని కోరారు. శాఖలతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకుంటామని అధికారి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# తనిఖీల పేరుతో వేధింపులు ఆపాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం సాక్షి** తనిఖీల పేరుతో నిజాయితీగా పనిచేస్తున్న రైస్ మిల్లర్లను వేధింపులకు గురిచేయవద్దని నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, ది నిజామాబాద్ డిస్ట్రిక్ట్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నిజామాబాద్ ధర్నా చౌక్‌లో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులు ప్రభుత్వానికి పలు డిమాండ్లను వినిపించారు.పెరిగిన ఖర్చులతో మిల్లుల నిర్వహణ భారంగా మారింది మిల్లింగ్ ప్రక్రియలో పెరిగిన పెట్టుబడులు, విద్యుత్ ఛార్జీలు, హమాలీ ఖర్చులు, ఇతర నిర్వహణ వ్యయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని మిల్లర్లు కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న ఖర్చులతో మిల్లులను నిర్వహించడం ఆర్థికంగా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల మిల్లింగ్ ఛార్జీని క్వింటాలుకు రూ.150కు పెంచాలని డిమాండ్ చేశారు.ఎనిమిది నెలలుగా బకాయిలు.. ఆర్థిక ఇబ్బందులు తమకు రావాల్సిన మిల్లింగ్ ఛార్జీలు ఇప్పటికే సుమారు ఎనిమిది నెలలుగా చెల్లించలేదని మిల్లర్లు పేర్కొన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో మిల్లర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి మిల్లర్లకు ఆర్థిక ఊరట కల్పించాలని కోరారు. మూడు నెలల్లోపు ధాన్యం తరలించాలి మిల్లులకు ధాన్యం కేటాయించిన తర్వాత మూడు నెలల్లోపు బియ్యాన్ని తీసుకునేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ధాన్యం ఎక్కువ కాలం మిల్లుల్లో నిల్వ ఉండటం వల్ల గోదాం, నిల్వ, నిర్వహణ ఖర్చులు భారీగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ అదనపు భారాన్ని మిల్లర్లపై మోపడం సరికాద న్నారు.రేషియో తేలకముందే కొత్త ధాన్యం



కేటాయించొద్దు బాయిల్డ్ రైస్ రేషియోకు సంబంధించిన అంశాన్ని స్పష్టంగా తేల్చకముందే కొత్త పంట ధాన్యాన్ని మిల్లులకు కేటాయించవద్దని మిల్లర్లు కోరారు. గత పంటకు సంబంధించిన రేషియో, బియ్యం రికవరీ తదితర అంశాలను స్పష్టంగా పరిష్కరించిన తర్వాతే తదుపరి పంట ధాన్యాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎండకాలం పంటపై ప్రత్యేక నిర్ణయం తీసుకోవాలి ఎండకాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా పంట నాణ్యతలో మార్పులు చోటుచేసుకుంటాయని, అలాంటి పరిస్థితుల్లో పచ్చి బియ్యం ఇవ్వడం సాధ్యం కాదని మిల్లర్లు స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాయిల్డ్ రైస్ మాత్రమే ఇవ్వగలిగే పరిస్థితి ఉందని తెలిపారు. పంట నాణ్యత, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు .సార్టెక్స్ రిజెక్షన్లు, నూకల తరుగు నష్టాన్ని పరిగణనలోకి తీసుకోవాలి సార్టెక్స్ రిజెక్షన్లు, నూకల కారణంగా ఏర్పడుతున్న తరుగు నష్టాలను కూడా లెక్కలోకి తీసుకోవాలని మిల్లర్లు డిమాండ్ చేశారు. వాస్తవ నష్టాలను పరిగణనలోకి తీసుకోకుండా మిల్లర్లపై అదనపు భారాన్ని మోపడం సరికాదన్నారు.ఇరుపక్షాలకు అనుకూలంగా మిల్లింగ్ ఒప్పందం మిల్లింగ్ ఒప్పందం ఇరుపక్షాలకు అనుకూలంగా ఉండేలా రూపొందించాలని సంఘాల ప్రతినిధులు కోరారు. ధాన్యం రేషియో, బియ్యం రికవరీ, తరుగు తదితర అంశాలపై స్పష్టమైన నిబంధనలు రూపొందించిన తర్వాతే కొత్త పంట ధాన్యాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.పాత ధాన్యానికి వాస్తవ పరిస్థితుల ఆధారంగా బిల్లింగ్1969 నాటి ధాన్యానికి సంబంధించిన అంశాల్లో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, నిర్ణయించిన రేట్ల ప్రకారం బిల్లింగ్ చేయాలని మిల్లర్లు కోరారు. ఈ విషయంలో ఉన్న సమస్యలను సవరించి తమకు రావాల్సిన మొత్తాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే నిర్వహణ మరింత కష్టం రైస్ మిల్లర్ల భద్రత, రైతుల భవిష్యత్తు, మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమ సమస్యలపై వెంటనే స్పందించాలని సంఘాల ప్రతినిధులు కోరారు. తనిఖీల పేరుతో నిజాయితీగా వ్యాపారం చేస్తున్న మిల్లర్లను వేధించకుండా,ప్రభుత్వం చర్చలు జరపాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు



**చొప్పదండి ,సెప్టెంబర్ 11( జనం సాక్షి ):**ఉపాధ్యా య దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను చొప్పదండి మండల విద్యాధికారి జ్యోతి ఆధ్వర్యంలో చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానం చేసి అవార్డు ప్రధానం చేశారు. కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో గొప్పది సమాజంలో ఎలాంటి గౌరవం దక్కేది కేవలం ఉపాధ్యాయులకే అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవోవేణుగోపాలరావు ,కౌన్సిలర్ జిట్ట మంగ, స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎండి జలీల్ , మరి సన్మాన గ్రహీతలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అన్ని ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా, మండల స్థాయి బాధ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనియం



**వీణవంక సెప్టెంబర్ 11(జనం సాక్షి)** వీణవంక మండలానికి చెందిన 20 మంది ఉపాధ్యాయులు,ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని మండల విద్యాధికారి శోభారాణి అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని శుక్రవారం రోజున స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువలతో, మెమొంటోళ్లు వారికి అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓ శోభారాణి మాట్లాడుతూ..వీణవంక మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలకు చెందిన 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శోభారాణి,స్థానిక సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్,ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి,శ్రీనివాస్,చంద్రమౌళి, ఉపాధ్యాయుడు నాగిరెడ్డి,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సొత్తును తిరిగి అప్పగించిన కమ్మర్పల్లి పోలీస్

**కమ్మర్పల్లి సెప్టెంబర్ 11(జనంసాక్షి)** పోగొట్టుకున్న సొత్తును తిరిగి అప్పగించిన కమ్మర్పల్లి ఎస్సై సిహెచ్.సతీష్, పోలీస్ సిబ్బంది సారంగాపూర్ కు చెందిన జులేఖా బేగం నిజామాబాద్ నుండి చౌట్ పల్లి గ్రామంలో బంధువుల వివాహనికి ఆటోలో వస్తుండగా తన పర్సు పోగొట్టుకున్నారు. అందులో ఒక తులం బంగారు కమ్మలు,వేయి రూపాయల నగదు సెల్ ఫోను ఉన్నట్టు ఫిర్యాదులులో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన కమ్మర్పల్లి ఎస్ఐ సతీష్,ఏఎస్ఐ వెంకటేష్ కుమార్ కానిస్టేబుల్ దినేష్ లు సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా పర్సనల్ ట్రాక్ చేసి స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో బాధితురాలికి పోగొట్టుకున్న బంగారు కమ్మలు,వేయి రూపాయల నగదు సెల్ ఫోను తిరిగి అప్పగించారు.పోయినవి అనుకున్నా బంగారు కమ్మలు, నగదు,సెల్ ఫోన్ తిరిగి అప్పగించిన కమ్మర్పల్లి పోలీస్ సిబ్బందికి బాధితురాలి కుటు ంబం కృతజ్ఞత తెలిపారు. ప్రజలు ఎవరైనా అత్యవసర సమయాల్లో డయల్ 112 సేవలను ఉపయోగించుకోవాలని కమ్మర్పల్లి ఎస్సై సూచించారు

# భిక్కనూరు రైతువేదికలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**భిక్కనూరు సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**-భిక్కనూరు మండల కేంద్రంలో గల రైతు వేదికలో శుక్రవారం మండల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి హాజరయ్యారు,ఈసందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 23 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం క్రమశిక్షణను పెంపొందించడంలో ఉపాధ్యాయులపాత్ర కీలకం అని ప్రశంసించారు. తల్లి తండ్రులు జన్మనిస్తే... గురువు విద్య,జ్ఞానం సంస్కారం అందించి విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుటంలో ముఖ్యపాత్ర వహిస్తారు అని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అధికారి సవితారెడ్డి,మండల విద్యాధికారి రాజగం గారెడ్డి, గ్రామసర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్,ఉపాధ్యాయుల మండల అధ్యక్షులు,కార్యదర్శులు అనిల్ కుమార్,శ్రీపాల్ రెడ్డి.కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసూన దేవి,మధుసూదన్ రెడ్డి, నరేందర్,స్వామి కుమార్, పాల్గొన్నారు.సన్మాన గ్రహీత ఉపాధ్యాయులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సన్మానించడంతో



# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం



**రుద్రంగి, సెప్టెంబర్ 11(జనం సాక్షి)**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన 15 మంది ఉపాధ్యాయులను గుర్తించి ప్రత్యేక అవార్డులతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ గెండి నారాయణ,తాసిల్దార్ పుష్పలత,ఎంపీడీవో నటరాజ్,హెచ్.ఎం సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ రామకృష్ణ, ఎస్సై మోతిరామ్ లు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు చూపే మార్గం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 13న హుజూరాబాద్‌లో ఎస్సెస్సీ 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హుజురాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :** హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం ఈనెల 13న ఆదివారం స్థానిక పట్టణంలోని హనుమకొండ రోడ్డులో ఉన్న మధువని గార్డెన్లో ఉదయం 10 గంటలకు జరుగుతుందని పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధులు గోలి సురేష్, శనిగరపు నరేందర్, అనుముల ప్రవీణ్ శర్మ, అక్కినపల్లి అనిల్ కుమార్, పొన్నోజు సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. సుమారు 37 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకోబోవడం సంతోషంగా ఉందన్నారు. తమ బ్యాచ్ లో ఎంతో మంది ఉపాధ్యాయ వృత్తిలో, సాఫ్ట్వేర్ రంగంలో, వ్యాపార రంగంలో, ప్రభుత్వ ఉద్యోగులుగా, మరికొందరు అమెరికాలో, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. నాటి గురువులు అందించిన ప్రోత్సాహంతోనే అందరూ ఎదిగారని తెలిపారు. ఈ సమావేశానికి నాటి



ఉపాధ్యాయులు కూడా హాజరవుతున్నారని, వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలిసే అవకాశం లభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు హాజరై పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాటి హెడ్మాస్టర్ ఆలేటి మదన్మోహన్ రెడ్డి, నాటి ఉపాధ్యాయులు గూడూరు మల్లారెడ్డి, రాధా కిషన్, రామకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు హాజరవ్తున్నారని తెలిపారు. పూర్వ ఐక్యతతో పాఠశాల అభివృద్ధితోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

**మంథని, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా మైదానం లో ఈ నెల 8న మంథని రూరల్, మంథని అర్బన్, ముత్తారం, రామగిరి ఎస్‌జీఎఫ్ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌ను ఘనంగా ప్రారంబించగా, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. "గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం క్రీడల ద్వారా ప్రతిభకు ప్రోత్సాహం" అనే లక్ష్యంతో క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక



దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ పోటీల ద్వారా ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, నిర్వాహకులను ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాచ్ది రాజు గౌడ్, ఆర్ టిఏ మెంబర్ మంథని సురేష్, పీఈటి దొమ్మటి రవి, వివిధ పాటశాలల ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**చొప్పదండి, సెప్టెంబర్ 11 (జనం సాక్షి):**నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రాక్షస కాండ నుండి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక దినమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఒబిసి మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. చొప్పదండి లో నిర్వహించిన మీడియా సమావేశంలో బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి నిజాం నవాబు దుర్మార్గపు పాలన కారణంగా తెలంగాణ ప్రాంత ప్రజలు మరో 13 నెలల పాటు బానిసత్వంలోనే మగ్గిపోయారన్నారు. వేలాది మంది అమరవీరుల త్యాగాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ చరిత్రను విస్మరించాయని మండిపడ్డారు. ముఖ్యంగా నేడు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతో సెప్టెంబర్ 17ను 'విమోచన దినోత్సవం' గా కాకుండా ప్రజా పాలన దినోత్సవంగా రాజకీయ



డ్రామాలు చేస్తుందని ఆయన మండ ిపడ్డారు. కర్ణాటక, మహారాష్ట్రల మాదిరిగానే తెలంగాణలోనూ సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరపాలని బీజేపీ గట్టిగా డిమాండ్ చేస్తూ వస్తుందని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా అధికారికంగా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం' వేడుకలను నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న స్ఫూర్తితో, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని అధికారిక పండగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సెప్టెంబర్ 17న చొప్పదండి నియోజకవర్గ కేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,జిల్లా యువమోర్చా అధ్యక్షులు సంగ నరేష్,చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్, రామడుగు మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 11**:దేశవ్యాప్తంగా ఏడు ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు, అధికారుల సంఘాల సమాహారమైన యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల పిలుపు మేరకు శుక్రవారం నిర్వహిస్తున్న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రాజారత్నం తెలిపారు.ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను అమలు చేయడంతో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగుల సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని ఆయన పేర్కొన్నారు. సమ్మె ఒక్కరోజే అయినప్పటికీ బ్యాంకింగ్ సేవలకు వరుసగా నాలుగు రోజుల పాటు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. శుక్రవారం సమ్మె, అనంతరం రెండో శనివారం, ఆదివారం సెలవులు ఉండగా, వినాయక చవితి సందర్భంగా పలు రాష్ట్రాల్లో సోమవారం కూడా సెలవు ఉండే అవకాశం ఉందని తెలిపారు.ఉద్యోగుల పెన్షన్ చెల్లింపు ప్రక్రియను మెరుగుపరచడంతో పాటు పెన్షన్‌ను పెంచాలని, పెన్షనర్లందరికీ ఏకరూప డియర్‌నెస్ అలవెన్సు ఫార్ములాను వర్తింపజేయాలని డిమాండ్ చేస్తోందన్నారు. జాతీయ పెన్షన్ వ్యవస్థ పరిధిలోని ఉద్యోగులకు పాత పెన్షన్ పథకంను ఎంచుకునే వెసులుబాటు కల్పించాలని కూడా బ్యాంకు ఉద్యోగుల సంఘాలు కోరుతున్నాయని కందుకూరి రాజారత్నం తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలి



**బోధన్, సెప్టెంబర్ 11 ( జనంసాక్షి )** : బోధన్ మండలంలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలని జిల్లా పంచాయతీ అధికారి బోధన్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు మంచినీటి, సౌకర్యం విద్యుత్ వంటి సౌకర్యాలపై అధికారులు గ్రామ సర్పంచులతో మమేకమై పనులు చేపట్టాలని ఆయన కోరారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని పూర్తిచేసే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. గ్రామ సర్పంచుల సూచనల మేరకు గ్రామ అభివృద్ధి కోసం అధికారులు పాటుపడాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీడీవో కిషోర్, వివిధ శాఖల అధికారులు, బోధన్ మండల సర్పంచులు పాల్గొన్నారు. సాలూర మండలంలో సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో బోధన్ డిఎల్పిఓ, సాలూర మండల ప్రత్యేక అధికారి నాగరాజు ఆధ్వర్యంలో మండల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు మండల శాఖ అధికారులు సర్పంచులతో వివిధ అంశాలపై సమీక్షను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండి నరసయ్య, మండల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

**హుజురాబాద్ , సెప్టెంబర్ 11 (జనం సాక్షి)** : సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రొంటాల సుహాసిని పాల్గొని మాట్లాడుతూ...ఉపాధ్యాయుల వల్లనే దేశ భవిష్యత్తు మారుతుందని ఆ విషయం సమాజం గుర్తించిందన్నారు. ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లాడుతూ..ఉపాధ్యాయుల గొప్పతనం తెలుసుకున్న సమాజం మరింత అభివృద్ధి చెందు తుంది అన్నారు.హుజురాబాద్ మండలంలో నో అడ్మిషన్స్ అనే బోర్డు ఉండే విధంగా ఉపాధ్యా యులు కృషి చేయాలని, అందుకు తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఎంఈవో విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రతి ఏడాది ఉపాధ్యాయులను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో



అవార్డులను అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఏడు ఉపాధ్యాయుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మండలంలో మొత్తము 18 మంది ఉపాధ్యాయులను సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలంలోని వివిధ కాంప్లెక్స్ లో గల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా ఉపాధ్యాయ సంఘాలు అధికారులు ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దేవరం శోభారాణి, అనురాధ, శ్రీ భవాని, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలంపల్లి ఆదర్శ రెడ్డి, అజ్మీరా రవి నాయక్, చక్రధర్, రవీందర్, కొంపల్లి సంజీవ్, మండలంలో ఉపాధ్యాయులు విద్యా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# పోచంపాడు ప్రాజెక్టు సందర్శించిన విద్యార్థులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం సాక్షి** నిజామాబాద్ పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అవగాహన, ప్రత్యక్ష అనుభవం కల్పించేందుకు నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం ఆధ్వర్యంలో విద్యా పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ విద్యా పర్యటన లో భాగంగా విద్యార్థులు నిర్మల్ కొయ్యబొ మ్మలు, పోచంపాడు ప్రాజెక్టు, అంకాపూర్ ప్రాంతాలను సందర్శించారు. నిర్మల్ కొయ్యబొ మ్మల తయారీ విధానం, వాటి ప్రత్యేకత, కళాకారు ల నైపుణ్యం గురించి విద్యార్థులు తెలుసుకున్నా రు.అనంతరం పోచంపాడు ప్రాజెక్టు (శ్రీరాంసాగర్ ప్రాజెక్టు) ను సందర్శించి,ప్రాజెక్టు నిర్మాణం, సాగునీటి ప్రాధాన్యత, నీటి వనరుల వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే అంకాపూర్ గ్రామాన్ని సందర్శించిన విద్యార్థులు అక్కడి వ్యవసాయ విధానాలు, గ్రామీణ జీవన విధానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు తదితర




అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.తరగతి గదిలో నేర్చుకున్న పాఠ్యాంశాలను ప్రత్యక్ష అనుభవంతో అనుసంధానం చేసుకునే అవకాశం ఈ పర్యటన ద్వారా విద్యార్థులకు లభించిందని, ఇటువంటి విద్యా పర్యటనలు విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం, సామాజిక అవ గాహనతో పాటు ప్రకృతి, వ్యవసాయం, కళలు, నీటి వనరులపై ఆసక్తిని పెంపొంది స్తాయని ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు.విద్యార్థుల సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ రమేష్ గారికి, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు అభిలాష్, రవిచంద్ర, మమతా గుప్తా,జ్యోతి రాణి, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**హుజూరాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి)** : నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల రాక్షస కాండ నుంచి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక దినమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ఘనంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని దర్శిని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సాయిని మల్లేశం పాల్గొని మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి నిజాం నవాబు దుర్మార్గపు పాలన కారణంగా తెలంగాణ ప్రాంత ప్రజలు మరో 13 నెలల పాటు బానిసత్వంలోనే మగ్గిపోయారన్నారు. వేలాది మంది అమరవీరుల త్యాగాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ సంకల్పంతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తుచేశారు. గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ చరిత్రను విస్మరించాయని మండిపడ్డారు. ముఖ్యంగా నేడు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజా పాలన దినోత్సవం' పేరుతోసెప్టెంబర్ 17ను 'విమోచన దినోత్సవం' గా కాకుండా ప్రజా పాలన దినోత్సవంగా రాజకీయ



డ్రామాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు .కర్ణాటక, మహారాష్ట్రల మాదిరిగానే తెలంగాణలోనూ సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం'గా జరపాలని బీజేపీ గట్టిగా డిమాండ్ చేస్తూ వస్తుందని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం మాత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా అధికారికంగా 'హైదరాబాద్ విమోచన దినోత్సవం' వేడుకలను నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న స్ఫూర్తితో, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని అధికారిక పండగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సెప్టెంబర్ 17న హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంతో పాటు జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కనుమల గణపతి,బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం మండల అధ్యక్షులు తూర్పాటి రాజు పారుపల్లి కొండల్ రెడ్డి కొలగాని రాజు దొంతరవేణి రమేష్ ర్యాకం మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని పెద్ద కొడప్గల్ మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని కాటేపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు



## కాటేపల్లిలో ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలు



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** మండలంలోని కాటేపల్లి గ్రామంలో శుక్రవారం ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏడాది పొడవున సేవలందించే ఎడ్లకు, ఆవులకు కృతజ్ఞతగా ఈ పండుగ నిర్వహిస్తారు. ఉదయమే వాటిని శుభ్రంగా కడిగి, వివిధ రకాల రంగులను అద్దారు. సాయంత్రం మెడలో గంటలు, నుదుటన బాసింగాలు, కాళ్లకు గజ్జెలు కట్టి, నూతన వస్త్రాలతో అలంకరించి భాజా భజంత్రీల నడుమ హనుమాన్ ఆలయం చుట్టు ప్రదక్షణ చేయించారు. అనంతరం తోరణం తెంపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామస్తులందరూ హనుమాన్ ఆలయానికి చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం జన సందోహం సంతరించుకుంది. ఆవులకు, ఎడ్లకు ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం సమర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులు స్వీకరించారు.



# మట్టి వినాయకులు ప్రకృతికి ఎంతో మేలు



**బోధన్,సెప్టెంబర్11(జనంసాక్షి) :**పర్యావరణహిత మట్టి వినాయకులు ప్రకృతికి ఎంతో మేలు చేస్తాయని సాలుర మండల విద్యాశాఖ అధికారిని రాజీ మంజుష స్పష్టం చేశారు. సాలూర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేషనల్ గ్రీన్ కోర్ కమిటీ ద్వారా పాఠశాలలో మట్టి వినాయకుల తయారీ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మట్టి గణపతులు పర్యావరణానికి ఎంతో మేలు అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల గణపతులను తయారు చేసి ప్రదర్శించారు, కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రాక్టికల్ నాలెడ్జ్ ని పెంపొందించడం పర్యావరణ అవగాహన పెంచడం,ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించడం శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం,పర్యావరణాన్ని రక్షించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు పరిచయం చేయడం జరిగిందని అధికారులు వివరించారు. విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను ఉపాధ్యాయులు పరిశీలించి మొదటి బహుమతి అమృత, రెండవ బహుమతి కృష్ణ, లక్ష్మి సింగాడె, మూడవ బహుమతి ఈశ్వర్, మైథిలి, జీఆర్ విజయ్ కుమార్ లకు బహుమతులను మండల విద్యాశాఖ అధికారులు రాజీ మంజుష చేతుల మీదుగా అందించారు. కార్యక్రమం జీవశాస్త్ర ఉపాధ్యాయులు రుద్ర సంతోష్ కుమార్ యాదవ్, విఠల్ కాంబ్లే సారథ్యం వహించగా. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, శోభారాణి, గంధం సాయిలు, సుధారాణి, జ్యోత్స్న, కామునిస్వామి, అరుణ్ కుమార్, సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో పారదర్శక పాలన



**ఎడపల్లి, సెప్టెంబర్ 11(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తయారిలో హయాంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ పారదర్శక పాలన కొనసాగుతుందని ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావ్ స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో మండలంకు కేటాయించిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అనే విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో రైతుల నుండి మొదలుకొని మహిళా లోకం వరకు అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 6 గ్యారంటీల అమలును పకడ్బందీగా నిర్వహిస్తూ ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారన్నారు. బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేసి బీద ప్రజల కష్టాలను దరిచేరకుండా వెసులుబాటు కలుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, ఉప సర్పంచ్ రామస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సంజయ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎజాజ్, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధారి హన్మంత్ రెడ్డి,గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమతుల ఆహారంతోనే ఆరోగ్యకరమైన ఎదుగుదల



**గంభీరావుపేట సెప్టెంబర్ 11 జనం సాక్షి:** పోషణ్ మాసం సందర్భంగా గోరింటాల అంగన్వాడీ-2 కేంద్రంలో శుక్రవారం పోషణ్ మహ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎర్రం లతిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ ముఖ్యఅతిథిగా హాజరై పోషకాహారం పై తల్లులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల సరైన ఎదుగుదలకు సమతుల ఆహారం ఎంతో అవసరమని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందే విధంగా ఆహారాన్ని తయారు చేసుకోవాలని తెలిపారు. వేపుళ్లకు దూరంగా ఉంటూ, పోషక విలువలు కోల్పోకుండా సరైన పద్ధతిలో వంట చేయాలని సూచించారు.కిశోర బాలికల్లో రక్తహీనత నివారణకు పల్లీలు--బెల్లం, నువ్వులు--బెల్లంతో తయారు చేసిన పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. సీజన్‌కు అనుగుణంగా లభించే పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని, బొప్పాయి, సీతాఫలం, జామ వంటి పండ్లతో పాటు మునగాకు, కరివేపాకు, బచ్చలికూర, తోటకూర వంటి ఆకుకూరలను తీసుకోవాలని సూచించారు.ప్రతి నెల అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను తీసుకువచ్చి వారి బరువు, ఎత్తును కొలిపించి ఎదుగుదల, పోషణ స్థాయిని తల్లులు తెలుసుకోవాలని అన్నారు. సర్పంచ్ ఎర్రం లతిక మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మశ్రీనిత, కిశోర బాలికలు, తల్లులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఎన్‌టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులను సద్వినియోగం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

◆ ఎన్‌టీపీసీ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

◆ ఎన్‌టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**
ఎన్‌టీపీసీ సీఎస్ఆర్-సీడీ నిధులను జిల్లాలో ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా సద్వినియోగం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీతోలి కలిసి ఎన్‌టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధుల వినియోగంపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్‌టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులను ఎంత మేరకు, ఏయే రంగాల్లో సమర్థవంతంగా వినియోగించవచ్చనే అంశంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాకు అందుబాటులో ఉన్న ఎన్‌టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులను సద్వినియోగం చేసేందుకు అవసరమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా విద్యా రంగం, వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

– ఎన్‌టీపీసీ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత : ఎన్‌టీపీసీ ప్రభావిత గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, వాటి అభివృద్ధికి సీఎస్ఆర్-సీడీ నిధులను వినియోగించేలా ప్రతి పాదనలు రూ పొందించాలని సూచించారు. గ్రామాల్లో విద్య, వైద్యం, మౌలిక వసతులకు సంబంధించిన అవసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

– నిధులను సమర్థవంతంగా వినియోగించాలి : ఎన్‌టీపీసీ సీఎస్ఆర్--సీడీ నిధులు వృథా కాకుండా, నిబంధనలకు అనుగుణంగా అత్యంత సమర్థవంతంగా వినియోగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న నిధుల మేరకు చేపట్టగల పనులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన ప్రతిపాదనలను రూపొందించి తదుపరి చర్యలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో సీఎస్ఆర్--సీడీ నిధుల ద్వారా చేపట్టే పనులు ప్రజలకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, సీపీఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై దాడులను అరికట్టాలి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**
దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వలో ప్లాట్ కొనుగోలు చేసేందుకు వెళ్లిన తనను కులం పేరుతో దూషించి, చంపుతామని చెలుకల శ్రీనివాస్, ఐలయ్య, మనోజ్ బెదిరించారని బాధితుడు కుక్క కనకరాజు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఐక్యవేదిక నాయకులు బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బాధితుడి ఫిర్యాదుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని పోలీసు యంత్రాంగాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కుక్క శ్రావణ్ కుమార్, కుక్క అశోక్, బొంకూరి నరేందర్, మామిడిపల్లి బాపయ్య, నంబయ్య, సతీష్, రామిళ్ల శారద, కల్లపెల్లి అశోక్,మోదుంపెల్లి శ్రావణ్, నూనె వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై జరుగుతున్న దోపిడీ, వివక్షను అరికట్టాలి

**- పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**- కల్లెపల్లి అశోక్ (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**
దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, భూ సమస్యలు, విద్య, ఉపాధి, గృహ వసతి, సంక్షేమ పథకాల అమలు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్ )పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూలి, రాజ్యాంగం దళితులకు సమాన హక్కులు కల్పించినప్పటికీ క్షేత్రస్థాయిలో నేటికీ కుల వివక్ష, అంటరానితనం, సామాజిక బహిష్కరణ, భూ ఆక్రమణలు, దాడులు కొనసాగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై జరిగే అట్రాసిటీ కేసుల్లో ఫిర్యాదులు స్వీకరించడంలో, కేసులు నమోదు చేయడంలో, పరిహారం అందించడంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు తక్షణ న్యాయం అందించాలి.
కేసు నమోదైన 45 రోజుల్లో అర్హులైన బాధితులకు ఆర్థిక సహాయం అందించాలి.
పెండింగ్‌లో ఉన్న అర్హత సహాయాలను వెంటనే విడుదల చేయాలి.
ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు దళితుల సమస్యలపై ఐక్యంగా పోరాడేలా చర్యలు తీసుకోవాలి.
కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక బహుమతులు వెంటనే అందించాలి.దళితుల పట్టా, అసైన్డ్ భూములకు రక్షణ కల్పించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు.ఇల్లు లేని దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ.అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రవణ్, జిల్లాల ప్రశాంత్,నాయకులు కుమ్మరి నవీన్, ఈర్ల లతా, శ్రీనివాస్, పెరక సతీష్,రెడ్డి,ఆది కృష్ణ, అభివర్ధన్, మధు,అరవింద్ శ్రీనాథ్, ఓంకార్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# 14వ వార్డులో వేగోళం మార్క్!!!

**- ఏ కార్యక్రమం అయినా ప్రత్యేకం!!!**

**- వెనక్కి తగ్గేది లే అంటూ ముందుకు!!!**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనంసాక్షి):**
మున్సిపల్ పరిధిలో వేగోళం కు ప్రత్యేకత ఉంటుంది. 14వ వార్డులో ఏ కార్యక్రమం చేసిన తన మార్క్ కచ్చితంగా పనిచేస్తుంది. వార్డు పరిధిలో ఏ కార్యక్రమం చేసిన తనకు ఒక ప్రత్యేకత ఉంటుంది. 14వ వార్డులో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నాడు అంటే కేవలం ఒక అబ్బయ్య గౌడ్ కె సాధ్యం. ప్రతి కార్యక్రమానికి అబ్బయ్య గౌడ్ మార్కు ఉంటుందనేది జగమెరిగిన సత్యం.

# ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలి

**- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**

పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :
ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని ?కమాన్ పూర్ తహసిల్దారు వాసంతి సూచించారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను ఆమే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి, విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాల వివరాలను బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఆధారాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ మాట్లాడుతూ.. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు అవసరమగు ధృవపత్రాలను బీఎల్వోలకు తప్పనిసరిగా అందించాలని సూచించారు. ఓటు హక్కు కోల్పోకుండా బీఎల్వోలు ప్రతి ఒక్కరితో మాట్లాడాలని కోరారు. వారితో పంచాయతీ కార్యదర్శి ప్రవలిక ,బీఎల్వోలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**- భావి తరాలకు అందిద్దాం - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపు**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, భావితరాలకు ఆ స్ఫూర్తిని అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు చాలా ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ముఖ్యఅతిథిగా హాజరై పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో రైతులు, కూలీలు, పేద ప్రజలు తమ హక్కులు, భూమి, భుక్తి, విముక్తి కోసం సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక మహత్తరమైన చారిత్రక ఉద్యమం. నిజాం నిరంకుశ పాలన,భూస్వామ్య వ్యవస్థ,దొరల దోపిడీ, వెట్టిచాకిరి,బలవంతపు వసూళ్లు, రైతులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సంఘటితమై పోరాట బాట పట్టారని తెలిపారు. 1948 నుండి 1951 వరకు సాగిన ఈ మహోన్నత పోరాటంలో రైతాంగం కమ్యూనిస్టు ఉద్యమం వేలాది కమ్యూనిస్టులతో సంఘటితమైంది. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం తెలంగాణ ప్రజలు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. దొడ్డి కొమరయ్య అమరత్వం ఈ పోరాటానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచింది.చాకలి ఐలమ్మ వంటి వీరనారీమణులు, అనేక మంది రైతు నాయకులు, మహిళలు, యువకులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. వెట్టిచాకిరి నిర్మూలన, భూమిపై రైతుల హక్కు, సామాజిక సమానత్వం వంటి లక్ష్యాలతో సాగిన ఈ ఉద్యమం తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కేవలం గత చరిత్ర మాత్రమే కాదు. అది నేటి తరాలకు అన్యాయానికి ఎదురు నిలబడే ధైర్యం, హక్కుల కోసం పోరాడే సంకల్పం, ప్రజల ఐక్యత యొక్క శక్తిని గుర్తుచేసే స్ఫూర్తిదాయకమైన ఉద్యమం అని అన్నారు. ఈ చారిత్రక పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలను, పోరాట స్ఫూర్తిని యువతకు చేరావేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కోడెం స్వామి,సహాయ కార్యదర్శి ఆరేపల్లి మానస్ కుమార్, పట్టణ కార్యదర్శి కలపల్లి నవీన్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం సాయి ఆజాద్,తుంగరాజు అఖిల్, శంకర్,అంజి,తదితరులు పాల్గొన్నారు.



# మొగిలిపాలెం సర్పంచ్ తిరుపతి ముదిరాజ్ పై దాడి దుర్మార్గం..

❍ దాడికి పాల్పడిన రమణారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్...

❍ టీఎంపిఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనచ్చుల మహేందర్ ముదిరాజ్, జేపీసీ అధ్యక్షులు చిక్కుడు రాజయ్య ముదిరాజ్

❍ ప్రజా ప్రతినిధిపై దాడి చేయడం...ప్రజాస్వామ్యంపై దాడి చెయ్యడమేనని వెల్లడి..



**చిగురుమామిడి సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం గ్రామ సర్పంచ్ తాట్ల తిరుపతి ముదిరాజ్‌పై దాడి దుర్మార్గం అని,దాడికి పాల్పడిన రమణారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కూనచ్చుల మహేందర్ ముదిరాజ్, ముదిరాజ్ జేఏసీ అధ్యక్షులు చిక్కుడు రాజయ్య డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సమాజానికి చెందిన సర్పంచ్ తాట్ల తిరుపతిపై జరిగిన దాడిని తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి కరీంనగర్ జిల్లా కమిటీ,ముదిరాజ్ జెఎసి కరీంనగర్ జిల్లా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు కూనచ్చుల మహేందర్,జేఏసీ అధ్యక్షులు చిక్కుడు రాజయ్య ముదిరాజ్ తెలిపారు.మొగిలిపాలెం గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ముగించుకొని వెళ్తున్న సమయంలో సర్పంచ్ తాట్ల తిరుపతిపై దాడి జరిగిందని,ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలై చేతికి ఫ్యాక్చర్ కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఒక ప్రజా ప్రతినిధిపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని,రాజకీయ విభేదాలను భౌతిక దాడులతో పరిష్కరించుకోవాలని చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు అర్థమే ఉండదని మహేందర్ అన్నారు. ముదిరాజ్ సమాజానికి చెందిన ఒక సర్పంచ్‌పై జరిగిన ఈ దాడిని కేవలం వ్యక్తిగత ఘటనగా చూడలేమని,దీనిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని అన్నారు. దాడికి పాల్పడిన వారెవరైనా,ఎంతటి రాజకీయ పలుకుబడి ఉన్నా చట్టం ముందు అందరూ సమానమే అనే విషయాన్ని పోలీసులు నిరూపించాలని డిమాండ్ చేశారు.ఓట్లు అడిగే సమయంలో ముదిరాజ్ సమాజం గుర్తొస్తుంది కానీ అధికారం వచ్చిన తర్వాత అదే ముదిరాజ్ సమాజానికి చెందిన ప్రజా ప్రతినిధులపై దాడులు చేస్తే మాత్రం చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు.పోలీస్ శాఖ తక్షణమే స్పందించి మొగిలిపాలెం సర్పంచ్ తాట్ల తిరుపతిపై జరిగిన దాడిపై కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి,దాడిలో పాల్గొన్న మోరపల్లి రమణ రెడ్డి అతని అనుచరులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఈ ఘటనపై వెంటనే స్పందించి బాధిత సర్పంచ్ కుటుంబానికి అండగా నిలవాలని,ముదిరాజ్ సమాజాన్ని బలహీనంగా భావించి ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడితే అది ఇకపై సాగదన్నారు. ముదిరాజ్ సమాజం ఐక్యంగా ,ప్రజాస్వామ్య బద్ధంగా,చట్టపరమైన మార్గంలో న్యాయం కోసం పోరాడుతుందని కూనచ్చుల మహేందర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ అధ్యక్షులు చిక్కుడు రాజయ్య, ఉపాధ్యక్షులు జడగల రాజయ్య,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు పప్పు సమ్మయ్య, టిఎంపిఎస్ ఉపాధ్యక్షులు బైక్ రాజమౌళి, వెంకటేష్,కార్యదర్శి గట్టు శ్రీధర్,బాలంకి మల్లేష్,జిల్లా అధికార ప్రతినిధి పిల్లి రవీందర్, మౌటం సంపత్,రామచంద్రపూర్ అధ్యక్షులు కుంభం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం

**- ఫిన్లాండ్‌లో నిర్వహించనున్న ఎడ్యుకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్‌కు ఎంపికైన దేవరాజు నాగరాజు**



**రామడుగు(జనంసాక్షి):** తెలంగాణ మోడల్ స్కూల్, రామడుగులో పీజీటీ (ఇంగ్లీష్) ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న దేవరాజు నాగరాజు ఫిన్లాండ్‌లో నిర్వహించనున్న ఎడ్యుకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్‌కు ఎంపికయ్యారు. ఇది పాఠశాలకు, కరీంనగర్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.గత 13 సంవత్సరాలుగా ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న నాగరాజు, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌కు స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా కూడా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలకు అనుబంధంగా 10వ తరగతి వర్క్‌బుక్, అభ్యాస దీపిక, ఇంటర్మీడియట్ అభ్యాస కరదీపిక, టీచర్ ట్రైనింగ్ మాడ్యూల్స్ వంటి విద్యా కార్యక్రమాల్లో ఆయన కీలకంగా భాగస్వామ్యం వహించారు.విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి, వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.విద్యార్థులను ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలకు సన్నద్ధం చేయడంలోనూ ఆయన విశేష ప్రతిభ కనబరిచారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఉపన్యాస పోటీలో శివప్రియ అనే విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచేలా ఆయన అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం ప్రశంసనీయమైనది.ఫిన్లాండ్ విద్యా పర్యటనకు తనను ఎంపిక చేసిన విద్యాశాఖ ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్ మేడమ్‌కు,జిల్లా విద్యాశాఖాధికారిణి,పాఠశాల ప్రిన్సిపాల్‌కు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన ద్వారా ఫిన్లాండ్‌లోని ఆధునిక విద్యా విధానాలను, ఉత్తమ బోధనా పద్ధతులను తెలుసుకుని, వాటిని తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలకు ఉపయోగపడేలా తన బోధనలో అన్వయించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ ఎంపిక పట్ల ఓఇూ రంగనాథ శర్మ, పాఠశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, బిరుదు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# బిఆర్ఎస్ తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ ధర్నా

నిరసన నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 11, (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న తీరుపట్ల నిరసన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్థానిక పాత బస్టాండులో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రతిపక్ష పార్టీ తీరును తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నర్సయ్య, హరిదాస్‌నగర్ సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి, మేడిపల్లి రవీందర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు ఊడుగుల సురేందర్, ఎడ్ల రాజ్‌కుమార్, మూర్తి వెంకటేష్, బండారిబాల్‌రెడ్డి, గంట వెంకటేష్‌గౌడ్ నంది కిషన్, త్యాగం నారాయణ, ఉప్పుల రవి, గుల్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, గుర్రవేణి రాజయ్య, చెరుకు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రతి విద్యార్థికి విద్యతో పాటు నైపుణ్యాలు.పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ పర్యటనలో టీజీఎంఐడీసీ విశ్వప్రసాద్, సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఐసిఐసిఐ బ్యాంకులో ఉద్యోగాలు సాధించిన గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు

**- అభినందించిన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ డ్రైవ్ లో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థినిలు పెగడ అంజలి, బీబీఏ కాసర్ల శ్రీజ, బీఎస్సీ(ఎం ఎస్ టి డి ఎస్) ఐ సి ఐ సి ఐ బ్యాంకులో ఆపరేషనల్ ఎగ్జిక్యూట్ గా సెలెక్ట్ కావడం జరిగిందన్నారు .వీరికి సంవత్సరానికి 3.12 టు 3.80 ప్యాకేజ్ సాధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ గంగ ప్రసాద్, టాస్క్ రీజనల్ సెంట్రల్ మేనేజర్ కౌసల్య , ఐసిఐసిఐ బ్యాంకు నుండి మేనేజింగ్ డైరెక్టర్ కందునూరి సతీష్, మరియు వారి టీం హాజరై విద్యార్థులను సెలెక్ట్ చేసి కంపెనీకి ఆహ్వానించడం జరిగిందన్నారు.. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్,అభినందించారు.అదేవిధంగా ప్రిన్సిపల్ జే .రవీందర్, టాస్క్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె కుమార్,మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు..



# అర్హుల ఓటు ఒక్కటీ మిస్ కావొద్దు

అర్హులైన ఓటర్లలో ఏ ఒక్కరి పేరు మిస్ కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్ ఓటర్ల జాబితా పరిశీలన జరుగుతున్న తీరును తెలుసుకునేందుకు కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం సాయంత్రం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కర్ర శ్రీనివాస్‌రెడ్డి నుంచి ప్రక్రియకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**పత్రాలు సేకరించి పరిశీలించాలి**

నో మ్యాపింగ్, కరెక్షన్స్‌కు సంబంధించి నోటీసులు అందించిన ప్రతి వ్యక్తి నుంచి అవసరమైన డాక్యుమెంట్లను సేకరించాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన పత్రాలను బీఎల్‌వోల యాప్‌లో డౌన్‌లోడ్ చేసి, వాటిని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు, ఆధారాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని పేర్కొన్నారు.బీఎల్‌వోలు గ్రామాల వారీగా చేపడుతున్న ప్రక్రియను రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

**డిలీషన్లలో అప్రమత్తత**

ఓటర్ల పేర్ల తొలగింపు విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని చిత్రా మిశ్రా సూచించారు. అర్హులైన ఓటర్ల పేరు పొరపాటున జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలన్నారు. నోటీసులు అందించిన వారి నుంచి సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకుని, వాటి ఆధారంగా మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. నో మ్యాపింగ్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. రిజిస్టర్‌లో తేదీల వారీగా ఓటర్ల పేర్లు, నోటీసులు జారీ చేసిన కారణాలు, సమర్పించిన పత్రాలు తదితర వివరాలను నమోదు చేయాలని సూచించారు.

**ఫారం-6, ఫారం-7పై శ్రద్ధ**

కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం – 6, ఓటర్ల జాబితా నుంచి చనిపోయిన వారి పేర్ల తొలగింపునకు సంబంధించిన ఫారం – 7 అంశాల్లోనూ నిబంధనల ప్రకారం జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఓటర్ల మార్పులు చేర్పులకు సంబంధించి ఫారం 8 ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నో మ్యాపింగ్ జాబితా పరిశీలనను సమగ్రంగా పూర్తి చేయాలని, ఈ ప్రక్రియపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వేముల శ్రీనివాస్‌తో పాటు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రవీందర్ మృతి టీబీజీకేఎస్, బీఆర్ఎస్‌కు తీరని లోటు

## టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

**యైటింక్లైన్ కాలనీ, (జనంసాక్షి)సెప్టెంబర్ 11:** రవీందర్ గారి అకాల మరణం ఆయన కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్), బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు.ఆర్జీ-2 తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం 8వ ఇంక్లైన్ కాలనీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో మిర్యాల రాజిరెడ్డి పాల్గొని రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 9న హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ రవీందర్ మృతి చెందడం అత్యంత విషాదకరమన్నారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా టీబీజీకేఎస్, బీఆర్ఎస్ పార్టీకి కూడా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక సంఘం, పార్టీ కార్యక్రమాల్లో రవీందర్ చురుగ్గా పాల్గొంటూ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడిగా, మందమర్రి పట్టణ అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. అందరితో ఆత్మీయంగా మెలిగే ఆయనతో ఉన్న అనుబంధాన్ని ఎప్పటికీ మరచిపోలేమన్నారు. రవీందర్ జ్ఞాపకాలు మనందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ దుఃఖ సమయంలో రవీందర్ కుటుంబ సభ్యులకు టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తల తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు



మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు.సంతాప సభలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు ఐ. సత్యం, అబ్బు శ్రీనివాస్‌రెడ్డి, బేటి చంద్రయ్య, బొడ్డు రమేష్, బేటి రవితేజ, బ్రాంచ్ సెక్రటరీ ముసుకుల అనిల్‌రెడ్డి, పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, వెంకటేష్, కరుణాకర్, నాయకులు తోట కొమరయ్య, చౌడ శ్రీనివాస్, రవీందర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## మండల ప్రజా పరిషత్ లో సామాజిక తనిఖీ కార్యక్రమం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 17,వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమము ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావు



అధ్యక్షతన నిర్వహించారు.1 నుండి 31, వరకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టబడిన పనులను సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి, శుక్రవారం మండల స్థాయిలో రిపోర్ట్ గ్రామాలలో మస్టర్ దిద్దుబాట్లు ఉన్న కారణంగా సంబంధిత క్షేత్ర సహాయకులకు రు. 5400 జరిమాన విధించడం జరిగింది. రోడ్డు పనులు పూడికతీత పనులు, సిసి రోడ్లు నిబంధనలకు అనుగుణంగా చేశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఓ కాలిందిని అదనపు డిఆర్డిఓ మల్లేశం వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# హమారా ప్రసాద్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**కథలాపూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి )**

కథలాపూర్ మండలంలోని హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి. అంబేద్కర్ ను కించపరిచే "కల్పిత నాయకుడు" అనే పుస్తక ఆవిష్కరణ రద్దు చేయాలి.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరుస్తూ అవమానపరుస్తూ, ఒక పుస్తకాన్ని వ్రాస్తున్నాడు. ఆ పుస్తకం పేరు "కల్పిత నాయకుడు " ది ఫాల్స్ అండ్ లీడర్" అనే ప్రతిపాదిత పుస్తకం కు సంబంధించిన పుస్తక రచయిత "హమారా ప్రసాద్," ను వెంటనే అరెస్టు చేయాలని కథలాపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మారంపెల్లి వినోద్ డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కాశవత్తుల లక్ష్మి రాజం కోరుట్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లింగం పెల్లి నరేష్ మరియు అంబేద్కర్ వాదులు దళిత సంఘాల కలిసి కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కించప రుస్తూ, అవమానపరుస్తూ, ఒక పుస్తకాన్ని రాస్తున్నాడు. ఆ పుస్తకం పేరు "కల్పిత నాయకుడు" "ది ఫాల్స్ లీడర్" అనే ప్రతిపాద పుస్తకం కు సంబంధించిన పుస్తక రచయిత "హమారా ప్రసాద్" రచించే




పుస్తకాన్ని ఆవిష్కరణ రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. అలాగే ఎస్సీ, ఎస్టీ, మరియు మిగతా కులాల మధ్య సమాజం లోని విభిన్న వర్గాల మధ్య విద్వేషం, శత్రుత్వాన్ని, రెచ్చగొట్టేలా, ఉన్నాయని ప్రజాశాంతి, సామాజిక సామరస్యం, పై ప్రతికూల ప్రభావం చూపే విధంగా ఉంది ఉందని వీరు ఆరోపించారు. సోషల్ మీడియా, ఖాతాలను "బ్లాక్ చేసి" పుస్తక ఆవిష్కరణ, ను ఆపివేయలని డిమాండ్ సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేదంటే రాష్ట్ర అంబేద్కర్ వాదులు, దళిత సంఘ నాయకులు, కలిసి రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, లలో "హమారా ప్రసాద్" దిష్టిబొమ్మ దహనం జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నాలు నిరసన కార్యక్ర మాలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేస్తు న్నాము. కాబట్టి వెను వెంటనే అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం సినయర్ నాయకులు మైస శ్రీధర్, మారంపెల్లి రంజిత్, మహేష్, తరి నరేష్ ,నల్ల అనిల్, వెంకటేష్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా ప్రకటించాలి

## కథలాపూర్ బీజేపీ మండల శాఖ డిమాండ్

కథలాపూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి)

కథలాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కథలాపూర్ మండల తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మండల అధ్యక్షులు మల్యాల మారుతి మాట్లాడుతు తెలంగాణ విమోచన దినోత్సవం (సెప్టెంబర్ 17) ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలు విమోచన పొందిన రోజు సెప్టెంబర్ 17, 1948. ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం అయ్యింది. ఈ విమోచన కోసం వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారు.ఈ త్యాగాలను స్మరించుకోవడానికి మరియు భావి తరాలకు తెలంగాణ చరిత్రను తెలియజేయడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నాము.కావున తమరు దయచేసి ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని మా వినతిని జిల్లా కలెక్టర్ కి మరియు తెలంగాణ ప్రభుత్వానికి పంపించగలరని ప్రార్థన సెప్టెంబర్ 17 ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించి ఘనంగా నిర్వహించాలి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండా ఆవిష్కరణ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి.స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను మరియు అమరవీరుల కుటుంబాలను సత్కరించాలి.
పాఠశాలల్లో తెలంగాణ చరిత్రపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ కోరుచున్నాము.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రి సత్యం, కథలాపూర్ మహేష్,గడ్డం జీవన్ రెడ్డి,ఒడ్డెటి సునీల్,కాసోజి ప్రతాప్,కల్లెడ ప్రసాద్,ముస్కరి కిషోర్,వీరమళ్ళ శ్రీనివాస్,ముంజ వీరేందర్,ఎల్లా వినోద్,క్యాతం జెలందరు,ప్రమోద్,రాహుల్,వినోద్ పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనంసాక్షి) :**
గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నివ్వాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకల సందర్భంగా శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగం పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ పాఠశాలలో విద్యార్థులచే ప్రత్యక్షంగా నిర్వహిస్తూ, వారిలో అవగాహన పెంచుతున్నామన్నారు. దీంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందుతుందన్నారు. ప్రతి అంశంలో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటాయన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతికకార్యక్రమాల్లో భాగంగా భక్తి గీతాలతో పాటు, పండుగ యొక్క విశిష్టత,ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను తెలియజేస్తూ,విద్యార్థుల ప్రసంగాలు పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు, ఆద్యాంతం ఉత్సాహభరితంగా సాగాయి, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్తి వివాదంలో తల్లి హత్య, తమ్ముడిపై హత్యాయత్నం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**కరీంనగర్ క్రైమ్ సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) :**
ఆస్తి వివాదం నేపథ్యంలో తల్లి, తమ్ముడిపై రోకలిబండతో దాడి చేసి తల్లిని హత్య చేసి, తమ్ముడిని హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసులో నిందితుడు అగుర్ల లింగయ్యకు గౌరవ ఫ్యామిలీ కోర్టు అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్ష విధించింది. నిందితుడికి రూ.10,000 జరిమానా కూడా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది.కేసు వివరాల ప్రకారం.. 24 అక్టోబర్ 2022న ఉదయం 9.40 గంటలకు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇరుకుల్ల గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నిందితుడు అగుర్ల లింగయ్య తనకు రావాల్సిన భూమి వాటాను తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని తల్లి, తమ్ముడిని కోరుతూ వారితో గొడవకు దిగాడు.ఆస్తి వివాదంతో ఆగ్రహించిన నిందితుడు తల్లి, తమ్ముడిని చంపే ఉద్దేశంతో రోకలిబండతో వారి తలలపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో తల్లి అక్కడికక్కడే మృతి చెందగా, తమ్ముడికి తీవ్ర తల గాయాలయ్యాయి.ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు క్రైం నంబర్ 318/2022లో ఐపీసీ సెక్షన్లు 302, 307 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని నేర అంగీకారంతో హత్యకు ఉపయోగించిన రక్తపు మరకలున్న రోకలిబండను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వైద్య, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ ఆధారాలు నేరాన్ని ధృవీకరించాయి.పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, న్యాయపరమైన ఆధారాల సమర్పణతో నేరం రుజువు కావడంతో న్యాయస్థానం నిందితుడు అగుర్ల లింగయ్యకు జీవిత ఖైదు, రూ.10,000 (పది వేల) జరిమానా విధించింది.2026 సంవత్సరంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇది 21వ కన్విక్షన్ కావడం విశేషం.ఈ కేసులో ఏసీపీ సీసీఆర్బి శ్రీనివాస్ జి పర్యవేక్షణలో దర్యాప్తు అధికారి, అప్పటి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. విజ్ఞాన్ రావు, ప్రస్తుత ఎ. నిరంజన్ రెడ్డి, పబ్లిక్




ప్రాసిక్యూటర్లు జె. శ్రీరాములు, ఎం. ప్రతాప్, కోర్టు డ్యూటీ అధికారులు ఎన్. రాజేందర్, కె. మధుసూదన్, కోర్టు మానిటరింగ్ సిబ్బంది ఆర్. శ్రీనివాస్ తదితరులు కీలకంగా కృషిచేసిన అధికారులను సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# యువ కార్మికులే సింగరేణి భవిష్యత్తు

## యూనియన్ కార్యకలాపాల్లో యువ కార్మికులు చురుగ్గా పాల్గొనాలి: ఐలి శ్రీనివాస్

**యైటింక్లైన్ కాలనీ, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):** సింగరేణి భవిష్యత్తు యువ కార్మికుల చేతుల్లోనే ఉందని, కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు సంస్థను కాపాడుకునేందుకు యువ ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని టీబీజీకేఎస్ నాయకుడు ఐలి శ్రీనివాస్ అన్నారు.అర్జీ -2 ఏరియా వకీల్‌పల్లి గనిలో పిట్ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణిలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, జాతీయ కార్మిక సంఘాల విధానాలు, సంస్థ భవిష్యత్తు, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యాచరణపై యువ కార్మికులకు వివరించారు. టీబీజీకేఎస్‌సింగరేణిలో సుమారు 55 శాతం మంది యువ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో టీబీజీకేఎస్ కృషితో 20 వేలకు పైగా నిరుద్యోగ యువతకు సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. గతంలో విజన్-2020 పేరుతో సింగరేణిలో కార్మికుల సంఖ్యను కుదించే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. ఒకప్పుడు సుమారు 1.16 లక్షల మంది కార్మికులతో కళకళలాడిన సంస్థను క్రమంగా కుదించే విధానాలు అమలయ్యాయని అన్నారు.సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గత ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని ఐలి శ్రీనివాస్ పేర్కొన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్, ఎక్స్‌టర్నల్ రిక్రూట్‌మెంట్ ద్వారా పదేళ్ల కాలంలో 20 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు.ప్రస్తుతం సింగరేణి ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, రూ.60 వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. కనీస అవసరమైన పనిముట్లు, విడిభాగాలు సైతం కొనుగోలు చేయలేని పరిస్థితులు నెలకొనడంతో చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కారం కాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో డిస్మిసల్స్, బదిలీలు, గోల్డెన్ హ్యాండ్‌షేక్ వంటి అంశాలతో కార్మికులపై ఒత్తిడి పెంచారని ఆరోపించారు. గత పరిణామాలను పరిశీలించి, తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని యువ కార్మికులు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సింగరేణిని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. సీనియర్ కార్మికులు, నాయకులు క్రమంగా పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో యువ కార్మికులు నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించేందుకు టీబీజీకేఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



**వకీల్‌పల్లి టీబీజీకేఎస్ పీట్ కమిటీ**

ఈ సందర్భంగా వకీల్‌పల్లి టీబీజీకేఎస్ ఫిట్ కమిటీని ప్రకటించారు. పిట్ కార్యదర్శిగా వెంకటేశం, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా దినేష్, ట్రెజరర్‌గా కె.మనోజ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అనిల్, వినోద్, అజయ్, సాయిరా, టెక్నీషియన్ ఇంచార్జిగా సంతోష్, జనరల్ షిఫ్ట్ ఇంచార్జిగా అరవింద్, సెక్షన్ ఇంచార్జిలుగా రంజిత్, సంజీవ్, వేణు, శ్రీనివాస్, సాగర్, సతీష్, మహేందర్, ప్రదీప్, హరికృష్ణ, సాయి కృష్ణ, శ్రావణ్, శంకర్, సాయి, సునీల్‌లను ప్రకటించారు.కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు బేతి చంద్రయ్య, రవితేజ, బ్రాంచ్ సెక్రటరీ ముసుకుల అనిల్ రెడ్డి, హరి ప్రసాద్, పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, సతీష్, వెంకటేష్ తదితరులతో పాటు యువ కార్మికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సాలూరలో దిష్టిబొమ్మ దగ్ధం

**బోధన్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**

స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుల తీరును నిరసిస్తూ శుక్రవారం సాలూర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్న రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత స్పీకర్ ను దూషించి అగ్రకులాల అహంకారాన్ని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు చాటుకున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నాశ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండడంతో పాటు దళితులకు పెద్దపీట వేస్తుండగా బీఆర్ఎస్ నాయకులు దళితులను చిన్నచూపు చూస్తూ వారిపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. దళితులు నడిచిన నీళ్లను నేలను శుద్ధి చేయడం బీఆర్ఎస్ నాయకుల పైశాచిక చర్యకు నిదర్శనమని, అంతేకాకుండా కుల అహంకార ధోరణితో బీఆర్ఎస్ నాయకులు విర్రవీగడం వారి రాజకీయ మనుగడకు చరమగీతం పాడినట్లేదని ఆయన అన్నారు. స్పీకర్ ను దూషించిన నాయకులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాలూర సర్పంచ్ సొక్కం లావణ్య రవి, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లభ్యమైన బాలుడు శశాంక్ మృతదేహం

**మల్యాల సెప్టెంబర్ 11 (జనంసాక్షి)**



తల్లి తన కొడుకుతో సహా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు బాలుడు శశాంక్(7) మృతదేహాన్ని గుర్తించి బయటకు తీసి మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మల్యాల లో తల్లి కొడుకుల అంత్యక్రియలు ముగిసాయి. గురువారం మల్యాల మండలం కేంద్రంలోని విద్యానగర్(పంపు)కు చెందిన గుండేటి కవిత(34) గురువారం తెల్లవారుజామున 5:30 గంటలకు ముత్యంపేట శివారులోని మారుపాక విశ్వనాథ్ బావిలో కొడుకుతో సహా దూకి ఆత్మహత్య చేసుకోగా గురువారమే ఉదయం 7 గంటలకు ఆమె మృతదేహం లభ్యమయింది కానీ కొడుకు శశాంక్ మృతదేహం కోసం పోలీసులు రెస్క్యూటీవ్ గురువారం రాత్రి అంతా బావి వద్దనే ఉండి గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం బాలుడు శశాంక్ మృతదేహం కనుగొన్నారు.

## 13న అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

## పీఐసీ ఛైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) :**

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, మధురానగర్ శాఖలకు సంబంధించిన సర్వసభ్య సమావేశం ఈ నెల 13న అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించబడుతుందని పిఐసి ఛైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పిఐసి ఛైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈనెల 13న ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు, కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని పిఐసి ఛైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు. సహకార సంస్థ నిబంధనల ప్రకారం సంవత్సరానికి రెండు సర్వసభ్య సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని, అందులో ఒక సమావేశం మార్చి 31వ తేదీలోపు, మరొక సమావేశం సెప్టెంబర్ 30వ తేదీలోపు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 30వ తేదీలోపు నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 13వ తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి కోరం తప్పనిసరి. కోరం అంటే మొత్తం అర్హత కలిగిన సభ్యులలో 1/10 (వన్ బై టెన్) మంది సభ్యులు హాజరు కావడం, అవసరమైన కోరం ఉన్నప్పుడే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించే అవకాశం ఉంటుందని,

అలాగే, రెండు సంవత్సరాల కాలంలో వరుసగా రెండు సర్వసభ్య సమావేశాలకు హాజరు కాని సభ్యులు నిబంధనల ప్రకారం ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి సభ్యుడు తమ బాధ్యతగా ఈ సర్వసభ్య సమావేశానికి విధిగా హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నానని పిఐసి ఛైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు.







## కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ఆర్జీ-2 జీఎం

**జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సింగరేణి పూర్తి సహకారం**

**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 11:**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, ఐఏఎస్, జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ బి. శ్రీరాములును సింగరేణి రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ శుక్రవారం వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌కు మొక్కలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్జీ-2 ఏరియా పరిధిలో కొనసాగుతున్న బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపడుతున్న మొక్కలు నాటే కార్యక్రమాలు, అలాగే సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న సీఎస్ఆర్ కార్యక్రమాల గురించి జీఎం వివరించారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని జీఎం లక్ష్మీపతి గౌడ్ తెలిపారు. దీనికి కలెక్టర్ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ శ్రీరాములు సానుకూలంగా స్పందిస్తూ జిల్లా యంత్రాంగం తరఫున సింగరేణికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..

**గంభీరావుపేట సెప్టెంబర్ 11 జనం సాక్షి;**

గంభీరావుపేట సముద్రలింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మక్తానాయక్ తండాకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందింది. బానోత్ తిరుపతి నాయక్‌కు రూ.60,000, బానోత్ రేణుకకు రూ.17,000 విలువైన చెక్కులను అందజేశారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి, చెక్కుల మంజూరుకు సహకరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం

## పాలుగోన్న ఏం ఈ ఓ లోకిని శ్రీనివాస్

కథలాపూర్ సెప్టెంబర్ 11 (జనం సాక్షి )

శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకుని మండలం లోని వివిధ పాఠశాల లో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి సన్మాన కార్యక్రమం లో ఉపాధ్యాయులకు మెమెంటో,మరియు సర్టిఫికెట్ అందజేసి వారిని శాలువా తో సత్కరించటం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో అంబారిపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కిసాన్ రావు, కథలపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ నరహరి ఉపాధ్యాయ సంఘ నాయకులు , మరియు మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మరియు ఏం ఆర్ సి స్టాఫ్ సి ఆర్ పి లు పాల్గొన్నారు.





## జూపాక గ్రామంలో పేద వృద్ధులకు, వితంతువులకు మధురమ్మ ట్రస్ట్ చీరల పంపిణీ

**ట్రస్టు నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్**

హుజురాబాద్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి) : శుక్రవారం రోజు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజురాబాద్ మండలంలోని జూపాక గ్రామంలో గ్రామ పంచాయతీ సూచించిన 30 మంది పేద వృద్ధులకు, వితంతువులకు చీరలను ట్రస్టు నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ చీరలను సర్పంచ్ తాళ్లపల్లి స్వప్న, ఉప సర్పంచ్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు జి. మహేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ... మధురమ్మ ట్రస్ట్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మన గ్రామంలో చీరలు పంపిణీ చేయడం జరిగినదని, అలాగే కుటుంబ సభ్యులు వృద్ధుల కొరకు సమయం కేటాయించి మానసిక ఉల్లాసాన్ని, పోషక ఆహారాన్ని అందించాలని సూచించారు. ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు, సమాజంలోని పేదలకు అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు, వృద్ధులు హర్షం వెలుబుస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మారపల్లి లక్ష్మి, ఇల్లందుల వెంకటేష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

### వినాయక నిమజ్జన రూట్లను పరిశీలించిన బోధన్ ఆర్డీవో



బోధన్, సెప్టెంబర్ 11 ( జనంసాక్షి ) : బోధన్ పట్టణంలో నిర్వహించే నిర్వహించే గణేష్ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశంను నిర్వహించడంతో పాటు నిమజ్జన రూట్లను బోధన్ ఏసిపి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. గణేష్ ఉత్సవాల శాంతి కమిటీ సమావేశంలో భాగంగా రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఎక్సైజ్, ఇరిగేషన్, ఆర్అండ్బీ, మున్సిపల్ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం నిమజ్జన ఘాట్లను పరిశీలించి, అక్కడ చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. ఈ మేరకు పసుపు వాగు, శక్కరనగర్ వినాయకుల బావి, జూనియర్ కాలేజ్ మైదానం లో వినాయకుల బావిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, బోధన్ మండల తహసీల్దార్ విఠల్, ట్రాన్స్కో ఏఈ నాయిని కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### డిజిటల్ పంటల సర్వేకు సహకరించండి - ఏ వోఈ.పైడితల్లి

సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనంసాక్షి) : డిజిటల్ పంటల సర్వేకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి ఈ. పైడితల్లి కోరారు. శుక్రవారం మండలంలోని చిన్నబొంకూర్ లో క్షేత్ర సాయి పరిశీలన నిర్వహించారు.వ్యవసాయ శాఖ చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని సాగు భూములను సందర్శించి సర్వే పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.వాలంటీర్లు మొబైల్ అప్లికేషన్ ద్వారా చేపడుతున్న జియో ట్యాగింగ్ విధానాన్ని, సాగు వివరాల నమోదునుఆమె పర్యవేక్షించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ప్రతి ఎక రాను పక్కాగా రికార్డు చేయాలని సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు.

– మొబైల్ కు సందేశం..72 గంటల్లో సవరణ గడువు : రైతుల సమక్షంలో వాలంటీర్లు నమోదు చేసిన పూర్తి పంట వివరాలు తక్షణమే సంబంధిత రైతు నమోదిత ఫోన్ నంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా చేరతాయని పైడితల్లి వివరించారు. ఈ వివరాలను రైతులు క్షుణ్ణంగా సరిచూసుకోవాలి. ఒకవేళ సాగు విస్తీర్ణం, వేసిన పంట రకం లేదా సర్వే నంబర్ల లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే గుర్తించాలి. సందేశం వచ్చిన 72 గంటల వ్యవధిలోనే స్థానిక వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సవరణలు పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. గడువు దాటితే రికార్డుల్లో మార్పులు చేయడం సాధ్యపడదని వివరించారు. మండలంలోని వాలంటీర్ లకు రైతులు సహకరించాలని కోరారు.

### ముగిసిన మండల స్థాయి బాలబాలికల క్రీడ పోటీలు



గన్నేరువరం, సెప్టెంబర్ 11 (జనంసాక్షి): జడ్పీహెచ్ఎస్ గన్నేరువరం పాఠశాలలో శుక్రవారం జరిగిన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి బాలబాలికల క్రీడా పోటీలను గురువారం ప్రారంభమై, శుక్రవారం ముగిసినాయి, ఈ పోటీలలో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇందులో అత్యున్నతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నేరువరం మండల విద్యాధికారి కే. రామయ్య హాజరై పోటీల్లో ఎంపికైన బాల బాలికలను అభినందిస్తూ, జిల్లా స్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో వి. ప్రవీణ,బి. రమ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎం.పీ.పీ.హెచ్.ఎస్ పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) సిరిసిల్లలోని నెహ్రు నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మట్టి వినాయకుల ప్రాధాన్యతను, తయారీ విధానాన్ని వివరించి, మట్టి వినాయకులను తయారు చేయించి, విద్యార్థులకు తల్లిదండ్రులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్లాస్టర్ ప్యారిస్ యొక్క నష్టాలను వివరించి, వినాయక చవితి పండుగ విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లావణ్య, జోషి,రవి,ప్రసన్న, కరుణ, రూప మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల తయారీతో పర్యావరణ పరిరక్షణపై అవగాహన..

గంభీరావుపేట సెప్టెంబర్ 11 జనంసాక్షి: తెలంగాణ మోడల్ స్కూల్, దమ్మన్నపేటలో వినాయక చవితి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు స్వయంగా మట్టితో వినాయక విగ్రహాలను తయారు చేసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. వినాయక చవితి పండుగ ప్రాముఖ్యతతో పాటు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయురాలు ఏ. శ్రీలత మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, భక్తి భావనతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. మట్టి వినాయక విగ్రహాల తయారీ ద్వారా ప్రకృతి పరిరక్షణ సందేశాన్ని విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.



## మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ ఔషధ మొక్కలపై పరిశోధన..



**ఉస్మానియా పీహెచ్డీ పట్టా అందుకున్న నిజామాబాద్ అటవీ బీట్ అధికారి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనంసాక్షి: ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అటవీ శాఖ బీట్ అధికారి డా. రాజేందర్ పీహెచ్డీ పట్టా పొందారు. హైదరాబాద్లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఉస్మానియా వర్సిటీ 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని అందుకున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక వేడుకకు ప్రముఖ శాస్త్రవేత్త, భారత్ బయోటెక్ అధినేత డా. కృష్ణ ఎల్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్చాన్సలర్ డా. కుమార్ మూలుగరం తదితరులు హాజరయ్యారు. ఔషధ మొక్కలపై పరిశోధన..డా. రాజేందర్ నిజామాబాద్ జిల్లాలోని మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్లో లభించే అరుదైన ఔషధ మొక్కలపై సమగ్ర పరిశోధన నిర్వహించారు. ఈ మొక్కల్లో ఉండే రసాయన సమ్మేళనాలు, వాటి యాంటీమైక్రోబియల్ లక్షణాలపై ఆయన చేసిన అధ్యయనం ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిశోధనకు సంబంధించి ఆయన సమర్పించిన మూడు పరిశోధనా వ్యాసాలు ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్లో ప్రచురితమయ్యాయి.భవిష్యత్లో మరిన్ని విస్తృత పరిశోధనలు..అటవీ ప్రాంతాల్లో లభించే సహజ సిద్ధమైన ఔషధ మొక్కల గుణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి, భవిష్యత్తులో మధుమేహం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నివారణపై మరింత లోతుగా పరిశోధనలు చేయడమే తన లక్ష్యమని డా. రాజేందర్ తెలిపారు. శాస్త్రీయ రంగానికి విశేష సేవలందించిన డా. రాజేందర్ను నిజామాబాద్ జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఐఎఫ్ఎస్ ప్రత్యేకంగా అభినందించారు. అటవీ శాఖకు పేరు తెచ్చేలా భవిష్యత్తులో ఆయన మరిన్ని పరిశోధనలు చేయాలని ఆకాంక్షించారు.



## విద్యారంగానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

**- 14,వ వార్డులో విద్యార్థులకు యూనిఫామ్ లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 11(జనంసాక్షి) : గత పాలకులు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, పేద విద్యార్థిని విద్యార్థులకు అండగా ఉంటూ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్యగౌడ్ ఆహ్వానం మేరకు,పూసల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత యూనిఫాంలను కౌన్సిలర్ పద్మ అబ్బయ్య గౌడ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల హాజరు శాతం పెంచడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం లక్షలాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నారని స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు,క్రీడలు, అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సీనియర్ కాంగ్రెస్ నేతలు గాజుల రాజమల్లు,ఉట్ల వర ప్రదీప్,ఈర్ల స్వరూప శేఖర్, తొర్రి కొంద ప్రభాకర్,గాదాసు మంజుల రవీందర్, కలువల శంకరమ్మ పూజలు,బంద మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ రైతు మృతి



రుద్రంగి సెప్టెంబర్ 11 (జనం సాక్షి)రుద్రంగి మండలంలోని రూప్లా నాయక్ తండా గ్రామానికి చెందిన రైతు విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన భూక్య చందర్ (50) అనే రైతు తన పంట చేనులో శుక్రవారం విద్యుత్ మోటారుకు సంబంధించిన మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది.ఈ ప్రమాదంలో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మృతుడు భూక్య చందర్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.చందర్ మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.రైతులు పొలాల వద్ద విద్యుత్ పరికరాలు,మోటార్ల మరమ్మతు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,మెయిన్ స్విచ్ ఆఫ్ చేసిన తర్వాతే మరమ్మతులు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

## బీఆర్ఎస్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి




సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలని పిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్రరావు పిలుపునిచ్చారు.గురువారం సిరిసిల్లలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు.పోలీసులపై బీఆర్ఎస్ నాయకుల దౌర్జన్యం,స్పీకర్పై తాతా మధు,నవీన్రెడ్డిల అనుచిత వ్యాఖ్యలను ప్రజలు తప్పుపడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్, బీజేపీ కలిసి రాష్ట్రంలో కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి బయటపడుతుందనే భయంతోనే అసెంబ్లీలో ఆందోళనలకు దిగుతున్నారని విమర్శించారు.కేసీఆర్ దళితులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని,కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు, రావుల రాములు, ఆకునూరి బాలరాజు, బొద్దుల శ్రీనివాస్, కూరపాటి శ్రీశైలం, ఆడెపు చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడినే పూజించాలి

సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి)వినాయక చవితిని పురస్కరించుకొని సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందరూ బాధ్యతాయుతంగా పండుగను నిర్వహించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్పిత నాయకుడు పుస్తక ఆవిష్కరణ నిలిపివేయాలి




కరీంనగర్ లీగల్, సెప్టెంబర్ 11 (జనంసాక్షి):శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా కోర్టు ఎస్సీ ఎస్టీ అడ్వకేట్లు కరీంనగర్ కోర్ట్ చౌరస్తా లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈ నెల 18న హమారా ప్రసాద్ వ్రాసిన కల్పిత నాయకుడు పుస్తక ఆవిష్కరణను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో మొదలైన ఈ ఉద్యమం ఇండియా మొత్తం వ్యాపించి ఈనెల 18న జరిగే పుస్తకావిష్కరణను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలిపివేసేలా ఉద్యమించాలి అని వారు డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసనీయత, విధేయత, నిబద్ధత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ గారు తన ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా రాజ్యాంగాన్ని తన చేతిలో పట్టుకొని రాజ్యాంగానికి కట్టుబడి పరిపాలన చేస్తానని ఓటర్లకు భరోసా ఇస్తే ఓటర్లు నమ్మి విజయ్ గారికి అధికార పట్టం కట్టారు అని తెలిపారు.రాజ్యాంగం యొక్క గొప్పతనం తెలియని హమారా ప్రసాద్ లాంటి వాళ్ళు అంబేద్కర్ గారిని కల్పిత నాయకునిగా చిత్రీకరించి లబ్ది పొందాలని చూస్తున్నారు అని హమారా ప్రసాద్ ని ఆయన వెనుక ఉండి నడిపిస్తున్న వారందరిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గద్దం లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ సుంకె దేవకిషన్, ఏపీపీ జనగాం నర్సింగ్, ముద్దమల్ల సుధాకర్, బూడిద మల్లేశం, గంట సతీష్, బండపల్లి శ్రీకాంత్,.చౌదమల్ల వీరస్వామి, నిషాని రామచంద్రం, మంద రవీందర్, మాతంగి రవీందర్, జక్కనపల్లి గణేష్, సంపత్, పొన్నాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



కమ్మర్పల్లి సెప్టెంబర్ 11(జనంసాక్షి) మట్టి వినాయకుడుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ గుండోజి దేవేందర్ విద్యార్థులకు సూచించారు.శుక్రవారం రోజున పాఠశాలలో విద్యార్థుల చేత స్వయంగా మట్టి వినాయకుల తయారు చేయించి ఇచ్చారు. విద్యార్థులు వినాయకుని అనేక రూపాలలో మట్టితో తయారు చేశారు.మట్టి వినాయకుడునే పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకున్న వారు అవుతామని ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద మట్టి వినాయకుని పూజించాలని విద్యార్థులకు సూచించారు.పాస్టర్ ఆఫ్ పారీస్ వినాయకుడిని పూజించడం ద్వారా ఊపిరితిత్తుల సమస్య, పిఒపి ద్వారా వచ్చే వాసనని పీల్చడం వల్ల దగ్గు , ఆస్తమా ,శ్వాసకోశ వ్యాధులు, వ్యాపించే అవకాశం ఉంది. వినాయక విగ్రహాన్ని పిఒపితో చేసిన విగ్రహాలు నదులు చెరువుల్లో నిమజ్జనం చేసినప్పుడు కరిగిపోవు. నీటిలో ఉండే జీవరాశులు చనిపోయే అవకాశం ఉంటుంది.అలాగే నీటిని కలుషితం చేస్తాయి.నేల గట్టిగా అయిపోయి మొక్కలు పెరగవు తద్వారా మొత్తం పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుంది అలా జరిగితే మానవాళి మనుగడకే అత్యంత ప్రమాదకరమని అన్నారు. కావున ప్రతి ఒకరు మట్టి వినాయకుని పూజించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కటకం సౌమ్య ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్నాచౌక్ లో బ్యాంకు ఉద్యోగుల భారీ సమ్మె




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11 జనం సాక్షి ఐదు రోజుల పని విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రధాన డిమాండ్తో పాటు బ్యాంకు ఉద్యోగులు, అధికారులు గత సంవత్సరాలనుండి ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బియూ) ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లాలో భారీ ధర్నా ని4ర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదు యూనిట్ కన్వీనర్ రమేష్, గురునాథ్ లు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు,ఆర్ బిఐ, ఎన్ఏబీఏఆర్ డీ, ఎస్ ఈబీఐ, ఎల్ఐసి వంటి సంస్థలకు ఇప్పటికే 5 రోజుల పని విధానం అమలులో ఉందని,బ్యాంకులకి కూడా ఇప్పటికే సానుకూల పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ, అమలులో జరుగుతున్న జాప్యాన్ని ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. "బ్యాంకు ఉద్యోగులు పని వేళలు ముగిసిన తర్వాత కూడా పెండింగ్ పనులను పూర్తి చేస్తున్నారు. సెలవు రోజుల్లో సైతం విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంకేతికత పెరిగినా పని భారం మాత్రం తగ్గలేదు. ఉద్యోగుల పని--జీవిత సమతుల్యత కోసం 5 రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలని నాయకులన్నారు. బ్యాంకుల లాభాల్లో ఉద్యోగుల కృషి కీలకమని పేర్కొంటూ న్యాయమైన పీఎల్ ఐని అందరికీ సమానంగా, పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ అలాగే బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉద్యోగులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఎన్ పీఎస్ స్థానంలో ఓపీఎస్ పునరుద్ధరణ, పెన్షన్ సమస్యల పరిష్కారం, రిటైర్డ్ ఉద్యోగుల వైద్య బీమా భారాన్ని తగ్గించడం తదితర సమస్యలను కూడా పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. "5 రోజుల పని దినాలు, తగినంత సిబ్బంది, గ్రాట్యుటీ పెంపు, ఎన్ పీఎస్ లో అదనంగా జమ చేసే 4% చందాపై ఆదాయపు పన్ను మినహాయింపు, పెన్షన్ అప్డేషన్ వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, ఐబీఏ సానుకూలంగా పరిగణించి వెంటనే పరిష్కరించాలి, లేనియెడల ఇదివరకే ప్రకటించిన విధంగా నెల చివరన జరిగే మూడు రోజుల సమ్మెకు అక్టోబర్ లో నిరవధిక సమ్మెకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. సమ్మెను విజయవంతం చేసిన బ్యాంకు ఉద్యోగులకు, అధికారులకు, ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన ఇతర ట్రేడ్ యూనియన్లకు యూఎఫ్ బియూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మెలో నిజామాబాద్ జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన సుమారు 1000 మంది ఉద్యోగులు, అధికారులు పాల్గొని సమ్మెను విజయవంతం చేశారన్నారు. ఈ సమ్మెలో యూఎఫ్ బియూ నాయకులు రాజు, మనోజ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.